16 పేజీలు అణా:        సం॥ చందా రు 4:        R. No. M. 3152

# జమీన్ రైతు

—సంపాదకుడు : నెల్లూరు వెంకటామానాయుడు.

సంపుటం 11        శుక్రవారము : నెల్లూరు : 6—9—40.        సంచిక 36

ఈ వారంలో—

1. ఆచార్య రంగా.
2. మన దైన్యస్థితి.
3. ఎందుకోసం యుద్ధం.
4. కథ: పశ్చాత్తాపం.
5. ఇది నిజంగాదు.
6. పాసిస్టు తత్వం.
7. అన్టి ఫాసిస్టు డే.

# లండన్ పై బెర్లిన్ పై విమానదాడి

## లండన్ పై, బెర్లిన్ పై తీవ్రవిమానదాడులు — డీగాల్ సేనాని ధీరప్రయత్నానికి ఫ్రెంచివలసలతోడ్పాటు — ఆంగ్లో-అమెరికన్ నావికాసంధి — పోలెండులో నాజీపేర్లు — ట్రాన్సిల్వేనియా స్వాహా — దక్షిణాఫ్రికాలో జనరలు స్మట్సుగెల్పు — బానూలో నుండి బ్రిటీషు సైనిక ఉపసంహారం — ఇండో చైనా రక్షణకేంద్రాలపై జపాను సైన్యసమీకరణ సన్నాహం

ఈవారంలోగూడ జర్మన్ విమానాలు లండన్ పైన, ఇంగ్లీషు విమానాలు జర్మనీలోని కొన్ని ముఖ్యపట్టణాలపైన, ముఖ్యంగా బెర్లిన్ నగరంపైన తీవ్రమైన దాడులు సల్పుతు చేయుచున్నవి. లండన్ చుట్టుపట్ల అనేక ప్రదేశాలలో నాజీవిమానాలు ఎగురుతూ వచ్చినవి.

ఆగ్నేయమూలయందు ఒకరోజున 200 విమానాలు ఒకటేసారి బైలుదేరివచ్చినవి. కాని, బ్రిటీషు వైమానిక ప్రైటర్ల శక్తిని శ్రీకొనలేక మరలి పోవలసివచ్చినవి. ఆంగ్లవిమానాలు 8 గంటలసేపు బెర్లిన్ నగరంమీద దాడీసల్పినవి. 10 మంది హతులయినారు. 28 మంది క్షతగాత్రులు. గోయాలిడ్జరులోని సామానుల గిడ్డంగికూడ ఆంగ్లవైమానిక దాడికి గురిఅయింది. పోయినవారం డోవరుమీద జర్మన్ విమానాలు దాడివెడలి నప్పుడు బ్రిటీషు ప్రజలు భయకంపితులయిరనియూ, అల్లకల్లోలము వ్యాపించి పోయినదనియూ, నాజీలు ప్రచారము చేయసాగినారు. అమెరికావార్తా విలేఖరియగు నికర్ బ్రోకరుగారు ఆటువంటిదేమీ జరుగలేదని దాడిజరిగిన వెంటనే డోవరుకు తానువెళ్ళివుండెననియూ, వెల్లడించిదారు. లండన్ పైకివచ్చిన జర్మను విమానాలు ఒకరోజున 85 కూలినవి. థేమ్సునది ముఖద్వారమువద్ద నిల్పబడియున్న రక్షణలగుండా దూసుకొని రావడానికి జర్మను విమానాలు ప్రయత్నించినవి. కాని లాభంలేకపోయింది. దాడివచ్చినప్పుడల్లా జర్మను విమానాలను 50 కి తక్కువ లేకుండా ఆంగ్లవైమానిక కళతఘ్నదళము పడగొట్టుచున్నదని వారము వార్తలు వచ్చుచున్నవి.

అంతేగాక బెర్లిన్, బులోన్ నగరాలపై నానాటికి తీవ్రమయిన దాడులు సల్పుతూ జర్మనీలోని కొన్ని ముఖ్యమైన నావికా శ్రయాలను, ఫ్యాక్టరీలను నాశనముచేసినవని మనము వింటున్నాము. దీనివల్ల లండన్ లోగాని చుట్టుపట్లగాని ఏమీ నష్టంకాలేదని అర్థంగాదు. బ్రిటీషు ప్రధానామాత్యుడైన చర్చిలుగారే రామ్సగేటువద్ద 1000 ఇండ్లు కూలిపోయినవని కామన్సు సభలో ప్రకటించినాడు. సెప్టెంబరు తే 1 దీన జర్మనీలోని మ్యూనిక్ నగరంపైన 80 నిమిషములసేపు గొప్ప వైమానికయుద్ధం జరిగినది. మనము వినే ఈ వార్తలన్నిటినీ బట్టిచూస్తే ఇంగ్లీషు ఛానల్ యొక్క ఫ్రెంచితీరంపై జర్మనీవారికి స్వాధీనమై నప్పటికి షుమారు నెలరోజులనుండీ కొన్ని వందల విమానాలు ఒక్కుమ్మడిగా పాల్గొంటున్న దాడులు సల్పినప్పటికి చెప్పుకోదగినంత ప్రమాదమేమీ కలుగకుండా ఆంగ్ల సంరక్షణా ప్రయత్నము బ్రిటన్ ను కాపాడుతున్నదని చెప్పవచ్చును.

### డీగాల్ సేనానికి తోడ్పాటు:

ఫ్రెంచిదేశం జర్మనులకు లొంగిపోయినప్పటి నుండీ డీగాల్ సేనాని ఇంగ్లీషు వారితో కలసి ఫ్రెంచి స్వాతంత్ర్యాసక్తులు చేర్చి బ్రిటను సంరక్షణ సన్నాహానికి తోడ్పడుతున్నాడు. ఫ్రెంచి సామ్రాజ్యంలోని కొన్ని వలసదేశాలు ఫ్రెంచిదేశంలోని పెటైన్ ప్రభుత్వాన్ని త్రోసిపుచ్చి డీగాల్ సేనానికి సంపూర్ణసహకారం చేయడానికి సంసిద్ధపడినవి. ఆఫ్రికాలోని ఫ్రెంచికామరూన్సు కాంగో వలసల గవర్నర్లు డీగాలుసేనానిని కొనియాడుతూ తమ సర్వస్వమునూ అతనికి అర్పించుటకు సిద్ధపడితిమని ప్రకటించినారు. ఛద్ అనే వలసప్రదేశం ఇదివరకే డీగాలువైపుకు వచ్చేసింది. ఇండో-చైనాలో ఇదివరకూ గవర్నరు జనరలుగా వున్న జనరల్ కాటురో డీగాలుసేనానికి సహాయం చేస్తున్నాడు. ఫ్రెంచి ఈక్వెటోరియల్ ఆఫ్రికా వలసలన్నీ డీగాలుసేనానికే తోడ్పడేటందుకు సిద్ధపడియున్నవి.

### ఆంగ్లో-అమెరికన్ నావికాసంధి:

క్రమక్రమంగా ఏదో ఒకరూపాన అమెరికాకూడా యుద్ధంలోకి ఒక్క అడుగు పెట్టినట్లే కన్పిస్తున్నది. న్యూఫౌండ్ లాండ్ లోనూ, బర్ముడాస్ లోనూ, అమెరికా ప్రభుత్వం నావికాశ్రయాలను నిర్మించుకోడానికి బ్రిటను అంగీకరించింది. దానికి విఘ్నమయిన పరిహారంకూడా బ్రిటను పుచ్చుకోలేదు. బహూకృతిగా వాటిని బ్రిటన్ అమెరికాకిచ్చింది. తర్వాత బహామాస్, జమైకా సెంటు లూసియా, బ్రిటిషు గయానా, ట్రినిడాడ్ మున్నగు బ్రిటీషు దీవులందు అమెరికా సంరక్షణ ప్రయత్నములు చేసేందుకు బ్రిటను అంగీకరించి అమెరికావారు 50 నయమ్ము మీరిన "డెస్ట్రాయర్స్" ను అమెరికా బ్రిటనుకు యిచ్చివేసింది.

వెండెల్ విల్కీగారు రూజ్వెల్టుగారు చేసిన ఈసంరక్షణ ప్రయత్నాన్ని శ్లాఘించినారు గాని కాంగ్రెసుకు చెప్పకుండా వారిఅనుమతిని పొందకుండా ఎందుకిట్లా చేయవలయునని ప్రశ్నించినారు.

### పోలెండులో నాజీపేర్లు:

పోలెండులోని పెద్దపెద్దబజార్లు, వీధులు, పేర్లు పూర్తిగా మార్చబడినవి.

వాటి కన్నిటికీ నాజీ నాయకులపేర్లు పెట్టబడినవి. అంటే బహుశా మనదేశంలోని విజయవాడకు బెజవాడ, మంగళూరుకు మాంగ్ లూరు కల్లికోటకు, కాలికట్, అని పేర్లు మారిపోయినట్లు వుండవచ్చును. లేదా, రష్యాలో విప్లవమువచ్చిన తర్వాత విప్లవ నాయకులపేరులతో కొన్ని ముఖ్య నగరముల విద్యాసంస్థల పేర్లు మార్చబడినవి. అట్లాగే నాజీనాయకుల పేర్లతోనూ, లేక జర్మనీ భాషయొక్క ఉచ్చారణలోనూ, పోలిష్ పేర్లకూడ మార్పుచెంది యుండవచ్చును.

### ట్రాన్సిల్వేనియా హంగరీస్వాహా:

ఇదివరకూ దక్షిణ దోబ్రుజా ప్రాంతంలో రుమేనియా వద్దనుండీ బల్గేరియా తీసుకొన్న సంగతి పాఠకులకు తెలిసిన విషయమే. ఇప్పుడు మూడువైపునుండీ ట్రాన్సిల్వేనియాలో చాలభాగాన్ని రుమేనియా దేశం హంగరీకి అర్పణచేయవలసివచ్చింది. హంగరీ రుమేనియా ప్రతినిధులు గల్గిన ఒక కమిషన్ గూడ ఏర్పడి తద్వారా ఆ ప్రాంతమంతా హంగరీ స్వాధీనము చేయబడుచున్నది. దీనికంతా కారకులు ఇటలీ జర్మనీ అధినేతలు. గత వారంరోజులుగా ఇటలీ విదేశాంగ మంత్రి కౌంటుసియానో, జర్మనీ విదేశాంగమంత్రి వాన్ రిబ్బెన్ ట్రాపుగారు హంగరీ రుమేనియా దేశాల మంత్రులను కల్పుకుంటూ సంప్రతింపులు జరుపుతూ వచ్చినారు.

జర్మనీఅధికార్లు రుమేనియాకేమో అభయహస్తమిచ్చినట్లు కన్పించింది. వియన్నాలో సియానో, రిబ్బెన్ ట్రాప్ గార్లు హంగరీ రుమేనియాల మంత్రులను కల్పుకొని ఏమేమో మాట్లాడి చివరకు ట్రాన్సిల్వేనియాలో చాలాభాగాన్ని హంగరీకి రుమేనియా అర్పించవలసినట్లుగా తీర్మానం చేశారు. ఈమాట వినబడగానే ట్రాన్సిల్వేనియాలో అసంతృప్తి రేగింది. రైతులంతా వీధుల్లోకివచ్చి ప్రదర్శనాలు చేస్తూ విపరీతంగా ఆందోళన చేయసాగినారు. ట్రాన్సిల్వేనియాలో చాలమంది మహాటా మున్లో కట్టుకొని తదితర ప్రాంతాలకు రుమేనియాలోపలికి శరణార్థులై వచ్చివున్నారు. బుకారెస్టు నగరంలో, బ్రహ్మాండమైన ప్రజా ప్రదర్శనాలు జరిగినవి స్వస్తిక పతాకం దించివేయబడినది. జర్మనీ, ఇటలీ హంగరీ, రాయబారులకార్యాలయములపై ప్రజలు దండెత్తి పోయినారు. ఇటలీ రాయబారి కార్యాలయముయొక్క కిటికీ గాజుఅద్దములు పగిలిపోయినవి. రుమేనియా సైన్యము వీధుల్లోకివచ్చి ప్రజలను చెదరగొట్టవలసి వచ్చినది. విధిలేని పరిస్థితులవల్ల ట్రాన్సిల్వేనియాను కోల్పోవలసివచ్చింది. కనుక ప్రజలు అనవసరంగా ఆందోళన పడక శాంతచిత్తులై వుండవలెనని ఆర్మీ రుమేనియన్ అంతరంగిక మంత్రి ప్రకటించాడు. ట్రాన్సిల్వేనియా రైతునాయకుడైన డాక్టరు మానూగారు నిరాశతో కూలిపోయినారని దానికి చికిత్సచేయటానికి వియన్నానుంచి స్పెషలిస్టు వైద్యుడువచ్చినాడనియూ తెలుస్తున్నది. ఈసందర్భంలో సోవియటు రష్యావైఖరి ఎట్లావుంటుందో ఎవ్వరికీ ఇంతవరకూ అర్థంకావడంలేదట.

### దక్షిణాఫ్రికా వైఖరి:

దక్షిణాఫ్రికాలో 2 పార్టీలున్నవని పాఠకులకు తెలిసిన విషయమే. ఒకపార్టీకి జనరల్ స్మట్సు ప్రధాని నాయకుడు. ఇతడు బ్రిటీషు సామ్రాజ్యానికి అనుకూలుడు. ఇతరనికి ఎదటిపార్టీకి జనరల్ హెర్ట్జాగ్ నాయకుడు. ఈయన జర్మన్ రాజకీయ పక్షపాతి. అసలీయుద్ధంలోకే దక్షిణాఫ్రికా దిగకూడదని మొట్టమొదటినుంచీ హెర్ట్జాగ్ చెప్తూనేవున్నాడు. ఇప్పుడైనా జర్మనీతో దక్షిణాఫ్రికా సంధి చేసుకోవాలె అంటాడు. కాని ఆయన ప్రతిపాదన దక్షిణాఫ్రికాపార్లమెంటులో వీగిపోయింది.

### 'బాను'లోనుండి బ్రిటిషు సైనికుల ఉపసంహారం:

దక్షిణ కన్యాకుద్ద బానూ అనే ప్రదేశం నుండి బ్రిటీషుసైన్యము ఉపసంహారించుకోబడెనని తెలుస్తున్నది.

### ఇండో - చైనా:

జపాన్ వారికోర్కెను ఫ్రెంచిగవర్నమెంటువారు అంగీకరించలేదు. ఇండోచైనాగుండా వ్యాపారకు గవాదారి నావికాశ్రయాలు అనరించి భరించి లాగుదామని జపాన్ ఆలోచించింది. కాని ఫ్రెంచిప్రభుత్వం లొంగిదని తెలుసుకొన్న తర్వాత ఇండోచైనారక్షణలమీదికి దాడి సల్పుతావని జపాన్ అంటున్నది. చైనా ఇదివరకే అందుకు సిద్ధపడేవున్నానన్నది. పరిస్థితి బంధి కొన్నాలలోనున్నది.

## కిసాన్ నాయకులు - ౧

# ఆచార్య రంగా

### కిసాన్ ఉద్యమ మూలపురుషులు

ఆంధ్రరాష్ట్రానికంతటికీ, 'కిసాన్' అనే పదం ప్రస్తుతం ప్రతిరైతుకూ అన్వయం అవుతుంది.

'రైతే దేశానికి వెన్నెముక' అన్న ఆర్యోక్తి ప్రతివారూ గమనిస్తే, భారతభూమికి నేటికీయిట్టి దుర్గతి పట్టేదికాదేమో!

అయితే, ఆ 'కిసాన్' పదాన్ని ఆంధ్రలోకానికి అందించినవారెవరో కాస్త పరికిస్తే అదనం అసలు ఉత్తర హిందూస్థానంలో రైతుకు 'కిసాన్' అని వాడుకవున్నా, ఆచరణలోని తేలేకపోయారు. మన తెలుగు నాయకులెవరూ.

కాని, ధీశాలి ఆచార్యరంగా, ఆపదాన్ని ఆంధ్రులకు నేర్పారు అంటే ఎవరూ "లేదు" అనేవారుండరంటాను!

వీరంగుగల సులోచనాన్ని దాల్చి, ప్రపంచాన్ని పరిశీలిస్తామో ఆరేరంగుగల దృశ్యాన్ని చూడగలగడం శాస్త్రయుక్తమైన ధర్మం.

అలాగే, ప్రతివారిలోనూ, ఏదో ఒక గొప్ప వుండి, 'నివురుకప్పిననిప్పు' వలె దాగివుంటుంది. కాని, ఏవ్యక్తినైనా సమన్వయపర్చుకోవడంలో కొంత అంతరార్థం వుండితీరాలి.

దాన్ని వివరించుకోదలచితే, అది యీర్ష్యగా పరిణమిస్తుంది.

'హృదయంవుంటే మనస్సు వుంటుంది! అట్లే యీ కర్షక నాయకుడు ప్రతివారిలోనూ ఏదో గొప్పవుందని గమనిస్తూ, దివ్యవిశాల ప్రేమహృదయుణ్ణిగా చేసివేసుకొని, ప్రేమాస్పదుడైపోయి 'మానవమాత్రుని కింత ప్రేమవుందా? అనే ఆశ్చర్యాన్ని గొల్పుతుంది, ప్రతీ క్రొత్తవారికికూడ.

మాత్నంగా పరిచయం కలుగజేసుకోడానికి నాకదే ప్రప్రథమదర్శనం నిడదవోలు రాజకీయ సభలో—

ఏమోకాని, నాకుపూర్వంనుంచే "రంగా" అంటే ఆదో ప్రేమ, భక్తి మెండుగా వుంటూ వుండేవి, స్వయంగాచూచి, యెరిగివుండకపోయినా.

సర్వసాధారణంగా, ప్రస్తుత విద్యాబృందమంతా యిటువంటి అభిప్రాయంలోని వారే నంటాను.

కాకపోతే, ఏనాడైనా హిట్లరును మస్సోలినిని, స్టాలిన్‌నుచూచి, వున్నామా?

ఆ దేరకంలో నన్ను లెక్క వేయవలసి వస్తుందేమోనంటూ.

బ్రహ్మాండంగా సభ జరిగిపోయింది. జనమ, యెవరిదారినివారు వెళ్ళిపోయారు. అయితే, ఆచార్యుడు మాత్రం, కలకత్తాకు వెళ్ళడానికి కాబోలు ప్రొద్దున్నే మేలుకొని వుండిపోవటం కలిగినది.

దాంతో వారి పరిచయం కలుగజేసుకోవడం కలిగినది.

వీరితో మరేను (భారతిదేవిని) ఎందుకు చూడక పోయానా? అనిపించింది.

వారి ఉన్నతాదర్శాలు అప్పట్లో నాకిక్క స్వస్తి చెప్పి రణరంగానికి దుముకుదామా అనిపించినవి.

నాయకులనుకునే, మన తెలుగునాయకులందరితోనూ, నాకు పరిచయముంది. కాని, అందరూ ఒకయెత్తు. మనరంగా నొక యెత్తుఅంటూ.

శ్రీలంకాని, ప్రేమపువాదులపై, సర్వాంగసుందరమైన "కిసాన్‌మజూదూర్" రాజ్యాన్ని నిర్మాణంచేయడమే యీయన జీవితాశయం.

భారతకీర్తిని, పరదేశాల్లో, అత్యంత రమణీయంగా దిద్దుకొని, దేదీప్యమాన ప్రభలతో ప్రకాశవంతంగా చాటిన, ఆంధ్రవీరులున్నారు.

కాని నిష్కళంకమైన హృదయావేదనతో జాతీయసేవ చేయువారిని వేళ్ళమీద లెక్కించవచ్చును!

వీరిలో ప్రాంగి, వారలు 'ఆత్మ' ఎప్పుడూ 'రైతుఉద్యమం' అనే సంగతేతప్ప, మరొక సంగతే లేదేమో!!

భారతదేశంలో రైతెన్ని కండగండ్ల పాలగుచున్నాడో. ఆ విచిత్రసృష్టి తనకు తినటానికి తిండీ, వుంటానికి యిల్లు, కట్టుకోడానికి సుద్ద లేక అల్లాడుతున్నాడో, ఆచిత్ర విచిత్ర చిత్రాన్ని చక్కగా అర్థంచేసుకొని, తనలో లీనం చేసుకొన్న ఆదర్శజీవి, ఆచార్య రంగా.

వారి అడుగుల్లో అడుగువేసుకొని, తన జీవితాశయాలు, ఆంధ్రులు నివ్వెరజెందేలాగ కొనసాగిస్తున్న వీర నారీమణి భారతీదేవి, తనకు సతియగుట, కిసాన్ లోకానికి ఒక జ్యోతి అనక తప్పదు.

పాశ్చాత్యదేశాలలో పతితో, విద్యాభ్యాసమునకు వెళ్లినవారు, బహు అరుదు.

కాని శ్రీ భారతీరంగా, ఆంధ్రుల్లో ప్రప్రథరాములు - పాశ్చాత్యదేశాల్లో అడుగు పెట్టడానికి.

ఈ మాతయొక్క అమోఘ కృషియే మన రంగాను, రాజకీయ లోకానికి దింపడానికి, కారణం.

భర్తతో సతి జైలుకేగిన వారిలో యీమె, అగ్రగణ్యురాలు.

ఉన్నతవిద్య నభ్యసించడం మూలంగానే, ఉత్తర హిందూస్థానంలో, 'కిసాన్' నాయకులంతా, ఆ సందేశాన్ని అమృతంగా పరిగణించ గల్గుతున్నారు, ఇప్పటికీ

అసలు ఆంధ్ర రైతాంగాన్ని 'మేలుకో సోదరా' అని జయభేరిమ్రోగించి, మేలుకొల్పిన మహనీయుడు, ఆదర్శప్రాయుడు, అద్వితీయ ప్రజ్ఞావంతుడు రంగా.

ఒక్కొక్కప్పుడు పట్టాభి చాలదేమోననిపిస్తుంది. యీయన రాజకీయ పరిజ్ఞానం.

అయితే, పట్టాభికున్న కుతంత్రం వీరికి లేదు. పట్టాభిదగ్గరనున్న ఛలోక్తులు వీరికవి కన్పడవు.

కావు! రైతుకు ఛలోక్తులతో పనిలేదు. కార్యదీక్షయే ప్రధానం అనే నుక.

వేదిక ఉపన్యాసాలతో పనిలేని కిసాన్‌కు రంగారక్షకుడైయాడు.

ఆరతుడుదనుకే ఆంధ్రనాయకులకి కన్నుకుట్టింది.

ఇంతకీ, నిరంతరకృషియే యీయన్ని యీ స్థితికి తెచ్చిందని యింకా మనబడా నాయకులు గ్రహించకున్నారంటే తప్పులేదేమో!!

మాటలు కోటలు దాటుతాయి. కాని, క్రియ శూన్యం. ఇలావుంటాయి, మన 'బడా' నాయకుల క్రియలు.

అధికారాలు సంపాదించి పెత్తనంచేయటం మహాసరదా చాలామందికి.

అటువంటివి గిట్టవు రంగాకు.

అందుకే, ఆంధ్ర పితకలాటంలోపడి గత 1936 లో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షత పదవికి రానివ్వకుండా చేయుచున్నారు.

పేరుప్రతిష్టలు సంపాదించాలనే వారొకరకపు నాయకులున్నారు మనలో.

అటువంటిది లేకపోబట్టే, యీ దాంభిక నాయకులకు యీయనఅంటే యీర్ష్య.

మానవుని ఉన్నతాదేశాలే అభివృద్ధికి తెస్తాయి. కాని, 'ఎవరో ఒకరు బాగుపడుతున్నారు; వారినిచూచి మనం కంట తడిపెట్టడం భావ్యంగాదు' అనే మాత్రాన్ని గ్రహించ గల్గినప్పుడే తనజీవితం పవిత్రవంతంగా పరిగణింపబడగలదు.

నిత్యమూ, తన బాధ్యతను గుర్తించినప్పుడే నాయకుడగుట.

* * *

నిడుబ్రోలులో రైతాంగ విద్యాలయాన్ని స్థాపించి, ఏటేట ఏన్నోవందలమంది 'కిసాన్ సేవకుల' ను తయారుచేసి "దేశధర్మవర్ బలిబలిజావో" అని దేశస్వాతంత్ర్యానికి పంపుతున్నారు, రంగా, భారతీదేవులు.

ఆ అత్యంత సేవని గ్రహించింది. ఆంధ్ర 'కిసాన్‌లోకం.'

అందుకే యీవెర్రి. అందుకే "రంగ, రంగా, నిడుబ్రోలురంగా" అని కిసానులు వీరావేశంతో చిందులు త్రొక్కుట.

ఈ వీరాధివీరులు, వీరావేశంతో తమ సెక్రెట్ల తలక్రిందులు చేసి, వారి 'కిసాన్ మజాదూర్ రాజ్యం' ను స్థాపించుకోగలుగుతారని యీ బ్రిటిష్ సామ్రాజ్య వాదులకు, 'రంగా' అంటే సింహస్వప్నం.

'త్యాగం' లోకధర్మం కావచ్చు! అందరూ చేస్తున్నారు త్యాగం. కాని, 'స్వార్థపరత్వం' అనే విషము దగ్గ్రించుకొని ... చేయూ "త్యాగులం" అంటేమాత్రం లోకాన్ని కప్పుర్చగలమా?

ఆ గమనిక మన నాయకుల్లో కరువడుతున్నది. అయితే, అడుగడుగునా కనుపడుతుండా విషయం రంగాలో.

ఏనాడో, బలిచక్రవర్తి, వామనమూర్తికి కండలు కోసి ఇచ్చినట్లు చదువుతాము. కాని యీనాడే ప్రత్యక్షంగా చూడవచ్చువ్యక్తి, తన సర్వస్వం అర్పించే త్యాగధనుడు, శ్రీ ఆచార్యరంగా, కనిపిస్తాడు.

ఇట్టి "కిసాన్ లీడర్" యొక్క సేవను సఫలీకృతం చేసుకొనడానికి, ముఖ్యంగా యువకులు ముందంజవేయాలి.

మానవాభ్యుదయానికి ఎన్నో ఆటంకాలు నిత్యమూ వస్తూనేవుంటాయి. కాని వాటిని, ధైర్యసాహసాలతో ఎదుర్కొని, సుస్థిరమైన నిష్ఠతో కార్యక్రమాన్ని నడపడమే నాయకుని కర్తవ్యం.

ఈ విషయాన్ని గమనించిన నాయకుల్లో ప్రప్రథమ కిసాన్ నాయకుడు, రంగా.

ఉదయమ, చేతోడు, నాతోడుగఉండి, ఘనకుడిభుజమని అలరారిన నాయకుడు శ్రీ శ్యాంబాబు నిర్యాణం, ఒక్కసారిగా దంపతులనేగాక యావత్తు ఆంధ్రదేశాన్ని కన్నీట ముంచివేసింది.

వారినిగురించి వచ్చేసంచికలో వివరిస్తాను.

* * *

నేడు "దేశసంరక్షణకట్టుం" నాయకుని శ్రీ కృష్ణజన్మస్థానాన్ని చేర్చింది.


జాతీయ సమరానికిసారథ్యం వహించి, కిసాన్ లోకాన్ని దేదీప్యమాన ప్రభలతో విజృంభింపజేసి, "కిసాన్ రాజ్యస్థాపన"కు పునాదుల వేసినప్పుడు వారిని ఎక్కడనుంచినా, కిసాన్‌లోకం మరువదు!! జీవనజ్యోతిని అత్యంత రమణీయంగా వెలిగించి భావప్రపంచి ప్రజ్వరింపజేయగల కిసాన్ లోకం "సంపూర్ణ స్వేచ్ఛ" కు బాధ్యత వహింపవారో కాలమే నిర్ణయింపగలదు!!!

'కిసాన్ మజాదూర్' 'లాల్ బావుటా' మన రంగా ఎగురవేసినప్పుడే స్వతంత్రభారత దాస్యవిమోచనము. రవివర్మ.

—గోభూమినుండి.




జగదీశ్ ఫిలిమ్స్‌వారి విశ్వమోహినిలో ఒక దృశ్యము




ఇందలి పాటలను హచ్చిన్సు రికార్డులలో వినుడు

జాతీయపతాకోత్సవము

గాంధీ మహాత్ముడు పతాకావిష్కరణం



మహాత్మాగాంధీ చిత్రములో దృశ్యము

## నెల్లూరు జిల్లాబోర్డుకు తీర్మానాలు

నెల్లూరుజిల్లా రైతుసంఘ కార్యదర్శి, జిల్లా బోర్డు సభ్యుడున్నూ అయిన రావిపాటి మహానందిరావుగారిచే రాబోవు జిల్లాబోర్డు మీటింగునకు నోటీసుయివ్వబడిన తీర్మానములు:—

(1) ఆల్ యిండియా కాంగ్రెసు కమిటీవారి సలహాలన్నిటిని బ్రిటిష్‌ప్రభుత్వము త్రోసిపుచ్చుచూ, అసందర్భములో అవివేకముగా రాజప్రతినిధి, ఆమేరీగారలు చేసిన వింతధోరణిప్రకటనలు భారతీయుల్లోకక్షలకు దారితీయుచున్నదని ప్రభుత్వంవారికి హెచ్చరిక చేయుచూ, అట్టి అవివేక ధోరణినిసభవారు తీవ్రముగా నిరసించుచున్నారు.

(2) జిల్లాలో మారుమూల ప్రదేశాల్లోనాకి పోకలనడుపాటూలు (రోడ్లు) లేనందున ప్రజలు పలు ఇబ్బందులు పడుచున్నారుగాన, కనీసము దొంకలనైన వట్టిరోడ్లుగా చేయుటకు పూనుకొని నావకొండ R. S. నుండి గొల్లపల్లి పోయిన్న దొంకను బాగుచేయించవలెనని తీర్మానించుచున్నారు.

(3) మాకెర్ల పంచాయతీ బోర్డువారిచే నడుపబడు వైద్యశాలలకు యిదివరలో తీసివేసిన గ్రాంటుకొంతైన యిచ్చుటకు తీర్మానించుచున్నారు.

## నెల్లూరుజిల్లా విద్యార్థి సంఘం

ఆడిటు రిపోర్టు (21-8-40 వరకు)

| | |
|---|---|
| జమ 130—14—0. | ఖర్చులు |
| పోస్టేజీ, తంతి | 10_12_6 |
| అచ్చుపని, స్టేషనరీ | 13_10_3 |
| హాలులు చార్జీలు | 32_10_9 |
| ప్రయాణం, బండ్లఖర్చు | 23_8_6 |
| లైటింగుచార్జీలు | 6_6_6 |
| ఇతరత్రాఖర్చు | 11_12_0 |
| నిల్వ | 32_0_6 |
| మొత్తం | 130_14_0 |

ఆహ్వానసంఘ అధ్యక్షునిచే లెక్క పరిశీలించబడినది.

యన్. వెంగళ్రాయుడు,
కోశాధికారి.

## నెల్లూరుజిల్లాలో ప్రచారం. చేనేత పారిశ్రామిక సంఘం

ఆంధ్రరాష్ట్ర చేనేత పారిశ్రామికసంఘ ప్రధాన కార్యదర్శిగారున్నూ, మద్రాసు చేనేత పనివారల రాష్ట్రీయ సహకారసంఘ గౌరవ ప్రచారకులును అగు శ్రీయుత్ పెండెం వెంకట్రాములుగారు వారము దినములుగా నెల్లూరుజిల్లాయందు ప్రచారమును చేయుచున్నారు. తే 28_8_40 ది కోవూరునందు శ్రీ తాళ్ల నారాయణశెట్టిగారి అధ్యక్షతను సభజరిగించి శ్రీ పెండెం వెంకట్రాములుగారు చేనేత పరిశ్రమనుగూర్చియును, ఇండియా ప్రభుత్వమువారు చేనేతపరిశ్రమకు ఇవ్వదలంచిన రక్షణోపాయముల నుపన్యసించిన తరువాత చేనేత పారిశ్రామికుల కనీసపు కోర్కెలు తెలుపునట్లు తీర్మానమును గావించి ఇండియా ప్రభుత్వమువారికి పంపబడెను. అటుతరువాత కోవూరుగ్రామమున చేనేతపారిశ్రామిక సంఘము నేర్పాటుకేయబడెను.

తే 30_8_40 ది బుచ్చిరెడ్డిపాలెం శ్రీ వారు కాశీపాలెమునందుగల భజనవారుని దేవాలయమునందు శ్రీ మిట్టదొడ్ల చిన పెంచలు శెట్టిగారి అధ్యక్షతను చేనేత పనివారల సభ జరుపబడినది. సభలో శ్రీ పెండెం వెంకట్రాములుగారు చేనేత పరిశ్రమనుగూర్చి ఉపన్యసించిన తరువాత ఇండియా ప్రభుత్వంనకు పంపుటకుగాను ఒకతీర్మానమామోదింపబడినది. అటుపిమ్మట బుచ్చిరెడ్డిపాలెం చేనేతపారిశ్రామిక సంఘ కార్యనిర్వాహక వర్గము ఎన్నుకొనబడెను.

తే 31_8_40 ది అలగానిపాడుయందు శ్రీ కొల్లుర్తి వీరాస్వామిగారి అధ్యక్షతను చేనేత పనివారల సభ జరుపబడినది. సభలో శ్రీ పెండెం వెంకట్రాములుగారు చేనేత పరిశ్రమనుగూర్చి ఉపన్యసించిన తరువాత అలగానిపాడు చేనేత పారిశ్రామిక సంఘము నేర్పాటుచేసి కార్యనిర్వాహక వర్గము ఎన్నుకొనబడినది.

—ఒకవిలేఖరి.

## ఇండియా సిలోను కలయిక.

బ్రిటిషుప్రభుత్వం సిలోనీయులకు స్వాతంత్ర్యం ఇవ్వకపోతే, ఇండియావారితో కలసికొని ఇండియా సమాఖ్యంలో చేరిపోయేటందుకు సిలోనీయులు ప్రయత్నిస్తారని శాసనసభ్యుడు పద్మనాభనుగారంటున్నారు.





(ట్రేడ్‌మార్కు)



రిజిష్టరు 2480

### కాకర్ల కామాక్షయ్యగారి పక్షవాత నివారణీ డిపో.

మా భువనేశ్వరి గుళికలు పక్షవాతేగ, రుద్రవాతం, వణుకు, తిమ్మిర్లు మొదలగు రోగాలకు జనులకు ఆపత్కాలములో ప్రాణదానమొసగి ప్రపంచ మంతటను ప్రసిద్ధి చెందినవి. కాకర్ల కామాక్షయ్యగారి ఫోటోమార్కుగల సీసాలు మాత్రమే ఉపయోగించుడు.

యితరులు యిదేపేరు పెట్టుకొని మోసగించుచున్నారు గనుక ఫోటో ట్రేడ్‌మార్కు గమనించి చూడుడు.

8 రోజులకు భువనేశ్వరి గుళికలు, తైలం, కంటిమందు రు 6—0—0

కాకర్ల వెంకటప్పయ్య, నేటివ్‌డాక్టరు, పక్షవాత స్పెషలిస్టు,
కాకర్లవారివీధి, కాశమ్మగుడి ప్రక్కన, నెల్లూరు.

### SALE! SALE! SALE! Reduced Sale Price Rs. 3-12-0



జెంట్స్ లివర్ రిస్టువాచ్ నెం. 44

పూర్వపుధర రు. 8. ఇప్పటిధర రు. 3-12-0. స్విజర్‌లాండ్ దేశములో లివర్ సామానులతో చేయబడినది. ఒక్కనిమిషమైనను తేడా లేక కాలం సరిగాచూపును. ఇండియా అంతటను అనేకవేలు యీమాదిరి గడియారములు అమ్మియుంటిమి. కాని యింతతక్కువ ధరలకు అమ్మియుండలేదు. చేతియందు ధరించిన బంగారపు ఆభరణమువలె యుండును. రోల్డుగోల్డు కేస్ నెం. 44 రు 3-12-0. 3 సం॥ గ్యారంటీ.

వెస్టరన్ స్విస్ వాచ్ కంపెనీ, పోస్టుబాక్సు 68, మద్రాసు.

**Western Swiss Watch Co ,**
*Direct Importers* POST BOX No. 68 MADRAS.

"ఆపరేషన్ అపాయకరం" —వైద్యశాస్త్రజ్ఞులు.

ఆపరేషన లేకుండా గొంతులో పెరుగు మాంసకండలను (టాన్సిల్స్)

### టాన్సినాల్ (రిజిష్టర్డు)

శాశ్వతంగా చక్కగా మాన్పును 5 సంవత్సరముల పరిశోధన ఫలితం: 4000 కేసులు పూర్తిగా నయమైనవి. కొండనాలుక పెరుగుట, దగ్గు, గొంతు బొంగురు యింకా ఎన్నో గొంతువ్యాధులను మాన్పుటలో జగత్ప్రసిద్ధి చెందిన దివ్యౌషధము టాన్సినాలు మాంచిన్యాయముగా యిచ్చును.

30 దినములకు మాత్రలు, ప్యాకింగ్ రు 5—0—0.
40 దినములకు రు 9—0—0. వి. పి. చార్జీ ప్రత్యేకము.

అన్ని మందుల షాపుల్లో దొరుకుతుంది—

టాన్సినాల్ లేబరేటరీ,
53 గోవిందప్పనాయకవీధి, జి. టి. మద్రాసు.

# ★ ఎందుకోసం యీ యుద్ధం? ★

—చండీ జగన్నాథం.—

గతవరోపా మహాసంగ్రామం సామ్రాజ్యవాద యుద్ధమని అందరు యిందుమించు అంగీకరించిన విషయమే. ఇప్పుడు జరిగేయుద్ధాన్ని రెండవ సామ్రాజ్యవాద యుద్ధమని కొందరు ఫాసిస్టువ్యతిరేక పోరాటమని కొందరు అంటున్నారు.

యుద్ధంలోపాల్గొని, దాన్ని నడిపించే రాజకీయ వేత్తలుమాత్రం 1914 లోనూ, యిప్పుడు కూడదాన్ని ధర్మయుద్ధంక్రింద పరిగణించవలని చెబుతూవుంటారు. కనక వాళ్ళ అభిప్రాయం మీదనేమనం ఆధారపడితే, నిజానిజములు సంపూర్ణంగా మనకు తెలియవు. యుద్ధంలో ప్రత్యక్షంగా పాల్గొననివారికొంత నిష్పక్షపాత దృష్టితో చూడగల్గినవారు. వాళ్ళ అభిప్రాయాలు కావాలి.

ఈరెండవ తరగతికి చెందినవారిలో రెండు తెగలున్నవి. యుద్ధం అసలేవద్దుఅనేవారున్నారు. వీరికి Pacifists 'శాంతిపర్లు' అంటారు. వద్దంటే పొయ్యేది కమ్మంటే వచ్చేదికాదీయుద్ధం, సామాజిక పరిస్థితులవల్ల ఒకప్పుడు యుద్ధంవస్తుంది, కనక యుద్ధానికి కారణభూతమైన సామాజిక పరిస్థితులను తొలగింపజేయడం మనకర్తవ్యం అని రెండవ తెగవారు వాదిస్తారు. వీరిని వామపక్షం వారని, సామ్యవాదులని అంటారు.

మన భారత జాతీయోద్యమంలో వామ పక్షీయులసంఖ్య కొద్దిగా వున్నప్పటికి సామాన్య జనంలో ముఖ్యంగా విపరీతంగా పీడిత ప్రజా సామాన్యంలో పలుకుబడిని సంపాదించగల్గినారు. సామాన్యప్రజలు అనేది ఒక లెక్కించదగిన రాజకీయశక్తిగా వీరికృషివల్ల ఏర్పడింది.

యుద్ధం ప్రారంభం కాగానే ఈ సామాన్య ప్రజల దృక్పథం ఎట్లావుండాలె? యుద్ధానికి తోడ్పడవలెనా అక్కర్లేదా అనేది ఒక చర్చనీయాంశం అయింది.

నాజీ జర్మనీలో, ఫాసిస్టు ఇటలీలో కార్మిక సంఘాలు అక్రమ సంఘాలు. కార్మిక పత్రికలకు తావులేదు. నాజీ లేక ఫాసిస్టు లేబరు నాయకత్వంక్రింద కార్మికబృందం వ్యవహరించవలె. స్వతంత్రంగా సంచరిస్తే బందీఖానా జూపుతారు.

ప్రతిపక్షుల కడుపులలోకి సీసాలు, సీసాలు ఆముదంపోసి ఒకటే భేదులు అయిపోయి, ఆ దెబ్బకు నాలిలంటే అదురుకునేట్టుగా చేయడం ఒక ఫాసిస్టు పన్నుగడ. ప్రతిపక్ష ప్రజానాయకుల ఆడవాళ్లను, పిల్లలను చెరబట్టి వాళ్ళను ఏడ్పించి తద్వారా నాయకులను లొంగదీసి ఏదైనా రహస్యమైనవిషయాల్ని చెప్పించడానికి ప్రయత్నపడడం మరొక నాజీపన్నుగడ. కమ్యూనిస్టును చంపితే నేరంకాదు. యూదుల ఆస్తిని దోచుకుంటే సంతోషవార్త. యూదులు కొందరు సుప్రసిద్ధ కమ్యూనిస్టు నాయకులు. ఐన్‌స్టీను వంటి శాస్త్రవేత్తను దేశంనుండి హిట్లరు వెళ్ళగొట్టినాడు. వాక్స్వతంత్ర సంఘటనా స్వాతంత్ర్యం జర్మనీ, ఇటలీలో మృగ్యమైపోయింది.

పైగా అప్పుడు సోవియటురష్యా అంటే నిప్పులు గ్రక్కేవారు హిట్లరు ముసోలినీలు.

అందువల్ల సోవియటురష్యా, దానితోబాటు కమ్యూనిస్టులంతా ప్రతిదేశంలోనూ ఫాసిజం, నాజీతత్వం వీటిని ఖండిస్తు ప్రపంచమంతా తీవ్రమైన ప్రచారం సాగించారు. తత్ఫలితంగా ఫ్రాంసుదేశంలో ఫాసిజాన్ని రూపుమాపడానికి పాపులరుఫ్రంటు గవర్నమెంటు ఏర్పడింది.

ఇంగ్లండునుంచి ఏడెను రష్యాకు వెళితే "రాజాగారు చిరంజీవియగుగాక" అని పాటను సోవియటు బాండువాయిద్యం పాడింది.

అందువల్ల సహజంగా అప్పుడనుకున్న దేమంటే ఇంగ్లండు, ఫ్రాన్సు, రష్యాలు కలసి జర్మనీని ఢీకొనబోతవని.

కానిఇంతలో స్పెయిను గొడవలో ఇంగ్లండు ప్రవేశించకుండా ఫ్రాన్సును వెనక్కి నెట్టిపట్టితే ఒక్కరష్యామాత్రం స్పానిషు ప్రజాస్వామిక ప్రభుత్వానికి సహాయంచేసింది. అందులో ఇంగ్లండుకు, రష్యాకు తీవ్రమైన మనస్తాపాలు కల్గినవి.

ఫ్రాన్సులోకూడా పాపులరు ఫ్రంటు గవర్నమెంటుపోయింది. ఫ్రాంకో - సోవియటు సంధికి విలువపోయింది.

ఆస్ట్రియా, జెకోస్లవేకియా సమస్యలపై న్యాయంగా యీయుద్ధం రావలసివుండేది. అప్పుడు ప్రజాస్వామ్యంకోసం జరిగే యుద్ధమని బాహాటంగా చెప్పడానికి అందరికీ వీలుండేది.

అన్నీ ఐపోయిన తర్వాత యిప్పుడు యుద్ధమనేటప్పటికి ఇప్పుడే యుద్ధమచ్చా అని చాలా మందికి అనిపించింది.

ఇప్పుడీయుద్ధం ఫాసిజానికి వ్యతిరేకం కాదా అంటే, ఫాసిస్టు ప్రభుత్వానికి వ్యతిరేకమేనని ఒప్పుకున్నా, ఫాసిస్టుతత్వాన్ని నిర్మూలించేందుకు తోడ్పడుతుందా అని ప్రశ్న వస్తున్నది.

ఇంతకాల విలంబన లేకుండా, జెక్కు, లేక స్పానిషు సమస్యపైన యుద్ధంవచ్చివుంటే ఈ మీమాంసకు ఇంత అవకాశం వుండేదికాదు. చిన్న రాజ్యాల స్వాతంత్ర్యంకోసం యుద్ధం చేస్తున్నామని మిత్రమండలివారు ప్రకటించవలసిన అవసరం లేక పోయివుండేది.

ఇంత మీమాంసకు అసలు కారణమేమంటే బ్రిటను బ్రిటిషు సామ్రాజ్యంలోని ద్వంద్వ రాజకీయ విధానం. బ్రిటిషు ప్రజలు అనగా బ్రిటను పౌరులెల్లరు సర్వస్వతంత్రులు. వాళ్ళరాజ్యం మీద మరేయితర జాతివారికి ఎటువంటి పెత్తనములేదు. పరిపాలనపద్ధతి ప్రజాస్వామికం. ప్రజాప్రతినిధి సంస్థలు నెలకొల్పబడినవి. ఇక బ్రిటిషు సామ్రాజ్యంలో కొన్నిటికి అధినివేశ ప్రతిపత్తి. మరికొన్ని కేవలం వలసరాజ్యాలు.

బ్రిటనుయొక్క ప్రజాస్వామికాన్ని రక్షించుకోడానికి బ్రిటిషు పౌరులు ప్రాణాలొడ్డుతారు. అది సహజం. కాని బ్రిటిషు సామ్రాజ్యం అంతా ఎందుకువారికి ప్రాణములొడ్డి తోడ్పడవలె? ఈ సామ్రాజ్యానికంతాకూడ బ్రిటను పౌరులను ఎదుర్కొన్నటువంటి గొప్ప ప్రమాదం వచ్చిపడిందా?

కెనడా, ఆస్ట్రేలియా న్యూజిలాండు దేశాలు దేశాలు యింగ్లండు దుస్థితి తమ దుస్థితియని భావించి, యుద్ధరంగంలోకి దిగినవి. దక్షిణాఫ్రికాకూడా అంతే. జనరలు హెర్జుగారు జర్మనీతో సంధిచేసుకుంటూ వున్నప్పటికి, ఇంతవరకు ప్రధాని జనరలు స్మట్సు పట్టుదలనెగ్గింది. తీవ్రంగా యుద్ధసన్నాహాన్ని దక్షిణాఫ్రికా చేస్తున్నది.

ఐరి యిండియాను, బర్మాను, లంకాద్వీపాన్ని అడగవలసిన పనిలేకుండానే బ్రిటిషువారు పెత్తందార్లు ఈ దేశాలని యుద్ధంలో దించివేసింది.

బర్మాలో "థేకిన్‌బాను" (స్వాతంత్ర్యపక్షం) ఇండియాలో జాతీయకాంగ్రెసు మహాసభ వీళ్ళ మలోని జాతీయవాదులేమంటున్నారు మాకు సంపూర్ణమైన ప్రజారాజ్యం యివ్వడానికి బ్రిటిషు ప్రభుత్వం అంగీకరిస్తే యుద్ధంలో హృదయపూర్వకంగా తోడ్పడుతాం అంటున్నారు.

లండనులో కూడ కదలిక ప్రారంభమయింది. పార్లమెంటుసభ్యులైన సోరెన్సెనుగారు ఇండియా స్వాతంత్ర్య సమస్యపై బ్రిటిషు సామ్రాజ్య ప్రభుత్వం అందోళనచేయవలెనని అంటున్నారు. వి. కె. క్రిష్ణమీననుగారు ఇందువిషయమై శ్రద్ధ వహిస్తున్నారట.

సోరెన్సెనుగారు చెప్పిన వాక్యాలు గమనించదగినవి. పశ్చిమంలో (యూరోపుఖండంలో) ప్రజాస్వామ్యం క్షీణిస్తు వస్తుంటే, తూర్పున (యిండియా, ఆసియా) మళ్లీ ప్రజాస్వామ్య భావము తేజోవంతంగా వెలిగితేగాని, ప్రపంచంలో ప్రజాశ్రేయస్సుకు మార్గంలేదు.

కనక మాటలలో నేగాక చేతలలో యుద్ధాశయములను రుజువు పరచవలెనంటే, ఇండియా, బర్మా, సిలోను స్వాతంత్ర్య సమస్యలను పరిష్కరించ బూనుకోవడం బ్రిటనుకు శ్రేయోదాయకము.

## రాజాజీ ప్రతిపాదన

ముస్లింలీగు కార్యవర్గ సభ్యులైన సింధు ఆర్థిక మంత్రి షేకు అబ్దుల్ మజీదుగారు రాజాజీ ప్రతిపాదనను ప్రశంసించి, కాంగ్రెసు పెద్దలద్వారా అధికారికంగా ముస్లింలీగు నాయకులకు దాన్ని తెలియపరిస్తే, సమాధానం కుదురవచ్చునని అంటున్నారు. జిన్నా ప్రధానిగావుండి, జాతీయ ప్రభుత్వం ఏర్పాటుగావడం రాజాజీసూచన.

## ఇందులో ఏం ప్రమాదమున్నది?

### రాజాజీ వ్యాఖ్య.

"యుద్ధం ముగిసేంతవరకు కేంద్రంలో ఒక గవర్నమెంటు వుండవలె. ముస్లింలీగు ప్రధానిక్రింద ఆ గవర్నమెంటు నడుస్తుంది. కాంగ్రెసు ముస్లింలీగు యిద్దరుకలసి బ్రిటిషువారిని ఎక్కడనుండి వెళ్ళపొమ్మనండి. ఇందులో ప్రమాద మేమున్నది. ముస్లింలీగువారికి?" అంటూ శ్రీ సి. రాజగోపాలాచారిగారు ఆగస్టు 29 వ తేదీన లా కాలేజి విద్యార్థులసభలో ప్రసంగించినారు. ఆయనగారి ప్రసంగ సారాంశాన్ని దిగువ వివరిస్తున్నాం.

యస్. ఇ. జేమ్సుగారు ఇండియా ఎట్లాగైతేనేం కాంగ్రెసువల్ల గాకపోయినా, స్వతంత్రరాజ్యమౌతుంది అన్నారు. బ్రిటిషువాళ్లు ఎంత అడ్డుపడినా సక్రమ స్వరాజ్యం వస్తుంది అని నేననుకుంటున్నాను. అంతేగాదు యస్. ఇ. జేమ్సుగారు వద్దన్నా వచ్చితీరుతుంది అందామనుకున్నా అయితే అట్లాఅనడం మర్యాదగా వుండదనుకున్నా.

ఫ్రెంచి విదేశాంగమంత్రి ఫ్రాన్సు యొక్క పునర్జన్మ ఫ్రెంచి స్వకీయశక్తివల్లనే గల్గవలెనన్నాడు. నిజమే. అట్లాగే అన్ని దేశముల పునరుద్ధరణ జరుగుతుంది. చైనాలో ఇండియాలోకూడా ఇదే నిజమే. ఇండియాకు పునర్జన్మ కలిగింది. స్వయంశక్తిమీదనే ఆధారపడి ఇండియా పైకిరాగలదు.

అయితే ఇండియా త్రోవలోవుండే అడ్డంకులేమిటివి? ఒకప్పుడు మనం చెప్పవలసిన మాటలు నాలుగు చక్కని యింగ్లీషులో హేతువాదరీత్యా వ్రాసిస్తే చాలునను కున్నాం. అట్లా మనకోర్కె నెరవేరలేదు. దురాశ, క్రోధం వీటితో కూడుకున్న మానవమానసిక ప్రవృత్తితో పోట్లాడవలసివచ్చింది. సంకుచిత దృక్పథంగల వారిని విశాలహృదయంతో మనమెదుర్కొన్నాము. అహింసా యుతంగా నిరోధించినాము. ఇప్పుడిదంతా ఒక ఉదరంగపుటాటలోకి దిగింది. ఆటను చూడవచ్చిన వారుకూడా ఫుట్‌బాల్ ఆటలో పాల్గొన్నట్లుగా వున్నది.

బ్రిటిషువాళ్లు వదలిపొయ్యేటప్పుడు నెమ్మదిగా, ఏకగారా లేకుండా పోకూడదా? విర్లంతులో ఏమయింది చూడండి. సమాధానపూర్వకంగా వరిషు స్వాతంత్ర్యసమస్యను పరిష్కారం చేసుకోనివుంటే డీవలరాకుంటే బ్రిటిషువారికి ప్రాణమిత్రుడింకొకడు వుండి యుంటాడా? ఐరిషు సోల్జరువంటి సోల్జరున్నారా?

ఇండియాలో నేను, నావంటివారు బ్రిటనుకు మిత్రులము. ఫలాపేక్షరహితంగా మాకోర్కె నెరవేరిస్తే ఫలాపేక్షగా మీకుసహాయం చేస్తాం అని చెప్తుంటే బ్రిటిషువారికామాట వినబడితేగా?

పైగా మనములను గాడ్డెలక్రింద లెక్కచేసి ఎల్లప్పుడు తామే మనపైన పెత్తనం చేయాలనుకుంటే అదేం బాగుంటుంది? ఈదేశంలో భాగాలు భాగాలుగా జనాభాను నిర్ణయించి ఈ భాగాలు కలిస్తేగాని మేం స్వరాజ్యం ఇచ్చేది అని బ్రిటిషుప్రభుత్వం వాదించడం ఏమీ అర్థం కావడంలేదు. ఈదేశంలో ప్రజాపరిపాలన జరగాలె. వ్యక్తి సంపాదన గాదు. కనక ప్రజాంతా ఏకమై విశ్వసించి ఒకదారిలోకి రావాలె. ఇందులో ఒకభాగాన్ని రెచ్చగొట్టిపెడితే ఎన్నటికైనా ఆభాగంవారు ఏఅధికారాన్ని స్వీకరించ వీలుగాని పరిస్థితి వస్తుంది. దానివల్ల అంతర్యుద్ధం. ఇంతవరకు పోతుంది ఇండియాలో బ్రిటిషువారి రాజనీతి ఫలితం.

—


# వి. వెంకటసుబ్బయ్య & సన్సు

బుక్ సెల్లర్సు,

బజారు :: నెల్లూరు.

అన్నివిధాలైన స్కూలుపుస్తకాలు, ఆంధ్ర, సంస్కృత, పద్య, గద్యకావ్యాలు, నాటకాలు, నవలలు, ఖండకావ్యాలు- అన్నివిధాలైన స్టేషనరీ సామానులు- ప్రింటింగుకు పనికివచ్చే 9, 12, 14 పౌనుల రఫ్, గ్లేజు, కాగితాలు- ఇంకా - ఇంకా - మీకేంగావలసియున్నా మావద్ద సిద్ధం

# పశ్చాత్తాపం

—కాళహస్తి లక్ష్మీకాంతశర్మ.

*

మామా!...మామా!...

జవాబులేదు.

"మామా! మామా! వెంకయ్యమామా! తలుపు తీయి" అంటూ కిష్టడు ఆదుర్దాగా ఆ నిశిరాత్రి సమయాన వెంకయ్యమామ తలుపు తట్టుతున్నా డు. అప్పటికే వూళ్ళో అంతా మాటుమణిగింది. నీమవడి చేశబ్దం మహా బధిరుడికికూడ వినవ య్యేలా వుంది నిశ్శబ్దం.

రైతులు కష్టించి తమ ఆయుష్కాలానికి కావ లసియ్యే పేద్యవృత్తి చే పాలేరుల ధాన్యము పం డించి తమకు కొంతైనా నిలుపు చేసుకో కుండా అంతా తమకే కొలచిన కారణాన తృ ప్తులై ధాన్యసంపదచే గర్వితమతులైన భూస్వా ములు మత్తుచే నిద్రపోతున్నారు. వారిళ్ళయం దలి కోళ్ళుకూడా "కొక్కొరొకో! కూ! అని కూడ కూయలేదు. పోనుపోను తైధాన్య గర్వముచే గర్వింపపట్టి భూస్వాముల గృహములందలి కోళ్ళు మాత్రం పోమనులుగాక తమ విధిని వేళపప్పక నిర్వర్తింపజాలియుండువా?

"మామా! మామా!...తలుపు...

కిష్టడు ఒకటి...రెండు...మూడుమార్లు పిలచినా కూడ వెంకయ్య బావకు మెళుకువగలగలా.

కిష్టడు యీసారి గొంతుగెత్తి "మామా... యెంకమామా...వెంకమామా!..."అంటూ పిలిచా డు. వెంకిమామకు మెళుకువగలిగింది.

"కిష్టా! వస్తున్నావుండు. దీపం వెలిగించి తలుపుతీస్తున్నావుండు. అక్కడేవుండు మారు పోకుమకో సేన్"...అంటూ వేపనముతోటి ప్రమిదను అగ్గిపెట్టితోటి వెలిగించి తలుపుతీసి చూచాడు కిష్టడ్ని.

కిష్టడిదేహం అంతా స్వేదప్రవాహమే! తలం తా విరియబడివుంది. తలగుడ్డాలేదు. ఇప్పుడు ఏమీ వుండినట్టులేదు. చేతికి కర్రాలేదు...

"ఏంరాకిష్టా! యింతప్రొద్దు పోయినాక ఒక్క డివే చేతికి కర్రాలేక...కాలికి చెప్పులూలేక... తలకు గుడ్డాలేక వచ్చావు? ఎప్పుడూ నీకు తొం దర! అదిఅంతా అలావుండనీ! యింతకూ కూడు తిన్నావా? లేదా? చెప్పు" అన్నాడు.

కిష్టడు రొప్పుతూరొప్పుతూ నోటమాటరాక చేతికి నోటిని అడ్డముపెట్టి "అరవగాకు మామా! అరస్తే వానోటికాడిదిపోతుంది."

వెంక: (మెల్లిగా) అట్టైతే సరిగాని చెప్పు. ఏం యింత తొందరపని.

కిష్ట: చెప్పుడానికేమా పరిగెత్తవచ్చింది. చూ చావా మామా? ఎంత పాపాలు జరుగుతు న్నాయో? ఇట్లాజరగబట్టేగదా మనకు కూ టికిగూడా జరగటంలేదు.

వెంక: (ఆత్రంతో) ఏం సమాచారం. ఏదో కొంప మునిగివుంటుంది. చెప్పు తొందరగా చెప్పెయ్యి.

కిష్ట: చూచావ్ యీయాళజరిగిన చిత్రాన్ని. ఆయొయ్యారు మనల్ని దూరంగా వుండమనిన్నీ, మనం బావనయీదిగుంచి నడవకూడదనిన్నీ! చెప్పుతుంటాడుకదూ? మాడు యీయాళ నేను ఆవులనూ, దూడలనూ కొఠాంలో కట్టేసివస్తుండినా. అయొయ్యారింటికి ఓ కుర్రో డు వచ్చివున్నాడు. ఆయన నన్నుమాచి మంచంపంమలో......

వెంక: (ఆగ్రంతో) ఓరి యీడి కిన్నా వాయి లాకుదివా? ఏంతపనికి పూనుకొన్నాడురా వాడు...

కిష్ట: (అరవగాకు) అప్పుడే యేమైంది. మంచం రెయ్యుము నేవలుకు చేసుండి "ఎందుకు సామీ మేము మాలోళ్ళం. మంచాల్ని తాకకూడదు" అని అన్నా. అందుకా బొర్రయొయ్యారు ఫరవా లేదని రెయ్యుంచుకొన్నాడు. ఇంకా అన్నా డు పరుప్పూ తెమ్మని... తెచ్చేశా. పండుకొ న్నాడు దానిమీద. చూచావ్ కదూ? మామా!

వెంక: ఆ! వుండు. పీడిపందా పట్టా వూళ్ళో అంతా యేకేస్తా.

కిష్ట: మామో! వుండు! వారితో చెప్పొద్దు వారి తో చెప్పొద్దు వానోటిముందరి తీసేస్తావు. పూరుకో. మనకు సందు దొరకదూ? అప్పుడు బయట పెట్టేదాం. మనకొమాత్రం సందు దొరక్కపోదులే!

వెంక: సరేగాని నువ్వుపోయి కూడు తినెయ్యి యింకొంచంసేపు ఆగితే కూడు మిగల్లేదని ముగించేసు. సరేగాని నువ్వు వచ్చేదేమైనా వాళ్లు చూచారా?

కిష్ట: అట్లు మాచేటట్లుగా వస్తానా? బయటికళ్లి వస్తుండా అని పరిగెత్తుకవచ్చాను. రేపటో చెప్పొద్దు. "నేనెళ్లుతుండా" అని కిష్టడు పరువెత్తాడు

వెంకయ్య అట్టే వాడివైపే కొంచేపు చూ స్తుండినాడు.

## 2

ఆవూళ్ళో బ్రాహ్మల యిల్లు అదొక్కటే. ఆయనపేరు రాజయ్య. ఆయన వైద్యంతో పాటు పౌరోహిత్యంకూడ చేస్తాడు. ఆయనకు రెండు గొఱ్ఱుల పొలంమాత్రం వుంది. దాన్ని ఆయన సొంతంగా సేద్యంచేయిస్తాడు. ఆయనకు 'మాల' స్పర్శయే తగులకూడదు. అయితే.

మంచాలకు నులక కావలసినప్పుడు, పైరు కోతలు, నాటేతలు, కలుపుతీతలు, యిదిజరిగే టప్పుడుమాత్రం మాలోళ్ల సాయంకావలసిందే!

ఆయనయింటికారోజా ఆయన అల్లుడు వెం కట రామయ్య వచ్చాడు. వెంకట రామయ్య జాతీయవాది! తీవ్రంగా అంటరాని తనాన్ని రూపుమాపేయాలని ప్రబోధంచేసేవాడు. ఆయన యింటిలో చాకిరీ వంటకూ బాలికలకు ఆట పాటలు నేర్పడానికి అన్నిటికీ హరిజనులనే నియ మించాడు.

వాడికి ప్రకారం మానవులలో జాతిమత భేధా లను సృష్టించనికారణాన, హరిజనుల కెడ్డుప్రత్యేక వర్తనచే విచక్షణలేని కారణాన వెంకటరామ య్య, కిష్టడిచేత మంచం వేయించుకొన్నాడు. ఇందులో తప్పేముంది? మాలలకూ, యితరులకూ, దేహనిర్మాణంలో భేదంవుందా? పైకెపవాళ్లను లోలోనవాళ్ల పమాళ్లపాఠశాలల్లో క్రైస్తవ కన్య లను ప్రేమించటం? ఏం వ్యాయమండీ? అని యీలా వాదిస్తూవుండేవాడు. అయితే రాజయ్య ముందు యిప్పటి కిప్పుడూ అంతతీవ్రంగా అంట రానితనాన్నిగూర్చి విమర్శింపలేదు?

## 3

వెంకయ్యబాబుకొక చిన్నవసారా? రెండు అంకణాలవసారాలో ఆతనూ అతడితల్లీ యిద్దరు మాత్రమే వున్నారు. యింకా పెళ్లి కాలేదు. వయస్సు ముప్పైయి యేంటయు.

వెంకయ్య గ్రామంలోని మాలలందరికీపెద్ద. అందరూ వెంకయ్య యేలాచెప్తే అలానడుచు కోవాలి. ఒక్కరూ ఆయన ఆజ్ఞలను మీరచినడువ కూడదు. అలానడిస్తే "తప్పు" అంటారు. ఆనింది చుడు "తప్పు"ను తప్పుకు చేందుకు పలుగురి ముం దట నిలువబడి "ఇక మీయాజ్ఞను అతిక్రమించను" అని తనతప్పును ఒప్పుకుని పైగా పీకెశెల్లంతెచ్చి పోశేరమ్మదగ్గరవి నివేదనగం చేయాలె. ఇదేతప్పు ను తప్పుకు చేందుకు నిబంధనలు.

ఎవరైనా తప్పుచేసి వాకస్వయంగా వెంక య్యయొద్దకేగి తప్పు ఒప్పుకోవాలె. అట్లావాడు ఒప్పుకోకపోతే ఆ తప్పు పైతప్పుచేసినవాడి మీదే పడునుంచి యీ సమయాన వాడిని కులం నుంచి వెలివేస్తారు. వాడింటి నుంచినీళ్లు ఎవరూ ముట్టరు. వాడికి చాకలి గుడ్డలు వుతకడు. మంగలి పనిచేయడు. రావడాలు, పోవడాలు జరుగవు. వాడు వాడిడికి రావడానికిలేదు సుడికళ్ల దానికి లేదు.

కానీ నేటివరకు ఎవరూ అలా తప్పు పైతప్పు చేసిన వాళ్ళనుపవలసి కారణాన వాన్ని తప్పు కో దానికి అవలంభింప వలసిన నిబంధనలు ఎవరికి తెలియవు.

## 4

గ్రామంలో అంతా పుకారు గేగింది. అంతా యీ విషయమై యే "అమ్మో! ఏమమ్మో! చూ చావ్. ఆ అయొయ్యారు కిష్టడిచేతనే మంచం పడక వేయించుకున్నాడు."

"అవునమ్మా! అన్నట్లు ఆయనేంట్లోనట అంతా మాలోళ్లేనట సర్దుకపోయ్యేది. ఆయన కెంతకరుణ అనుకొన్నావు మన మాలలమీద."

"ఇక రాజయ్య మనల్ని అవతల పొమ్మనేం దుకు నోరెక్కడినుండి వస్తుంది. తన అల్లుడే యీలా చేశాడంటే ఏమొఖం పెట్టుకొనిమనల్ని అవతల పొమ్మంటాడు."

యీలా ఎవరినోటబట్టినా యీ ప్రశంసలే! ఎవరినడిగినా యీప్రశ్నలే! ఎవరు కేసినా ఏటికి వ్యాఖ్యానాలే!

## 5

ఐదారురోజులుగా వెంకిటికి జ్వరం కాస్తుంది. కిష్టడే పశువుల మేపుకపోయి రాత్రిసమయంలో యింటికళ్లి దానికింత గంజికాచిపోస్తాడు. రా త్రంతా మేల్కొని వుంటాడు. గంట గంటకు నాడిపట్టిచూస్తాడు. కాని గుణాన్ని గ్రహించ లేడు. ఆదుర్దాగా చూస్తాడేగాని గుణగ్రహణ శక్తి వాడియందులేదు. మళ్లీ తెల్లవారేసరికి యింతగంజి కాచిపెళ్తాడు పశువులకాపుకు. ఫీగా విషయం రాజయ్యకు తెలియదు. రాత్రిళ్లు యింటి కెళ్లుతున్నాడంటే ఆయన అంగీకరిస్తాడా?

యీరోజు మిక్కిలి తీవ్రంగా కాస్తుంది జ్వ రం. వచ్చేప్రాణం పొయ్యేప్రాణంగూడా తెలీడం లేదు. యింత గంజికూడా లోనికి పోవడంలేదు. కిష్టడు ఆవేళటప్పుడు బయలుదేరాడు. తన కా మందులు యింటికి "సామే..."

నిద్రపోతున్నాడు రాజయ్యపంతులు.

"సామే......సామే!"

"ఆఁ! ఎవరురా? పాడుగాడ్డ."

"అయొయ్యా...సామే! పిల్లకు జ్వరంకాస్తుంది. యింతమాత్ర దయచేస్తే పిల్లను బ్రతికించుకుంటా"

"ఎవడురావాడు? వేళాపాళాలేదు."

"అయ్యా! నేను కిష్టడ్ని...మాత్రకొస్తి... పిల్లకుయిన్నండి బాబూ..."

"ఎవరురా పిల్ల... నీకూనాకూను..."

"అయ్యా! వెంకటి జ్వరం లెస్సగాకాస్తుంది"

"ఎవరు చెప్పారురా...

"నేనే జూచివచ్చాను. ఇంతమాత్ర ఇయ్యండి బాబూ!"

"ఛీ! వేళాపాళాలేదు. అదిచస్తే నీకేమ... వాళ్లేద యిద్దరుకీడా పోతుంది. నీకు మందు పెడ్తే బ్రహ్మహత్య పాపం చుట్టుకుంటుందిరా! వెళ్లు వెళ్లు దూరంగా వెళ్లు"

"దూరంగానే వున్నాబాబూ...మాత్రఇస్తే పరతా" "అంతవరకు యిక్కడే వస్తావా దున్నపోతా? అనాడు వూళ్లోఅంతా పుకారు లేగించావే వాళ్లపడుగు మాత్రలు యిస్తా ను వాళ్ల మొఖాన్నిందిచెప్పి. దున్నపోతుగాడిద. మళ్లీ కెప్పటికీ కలలోకి మాత్ర అడగకొచ్చావా? అంటూ తలుపుటంగని వేసుకొని పడ్లాడు రాజయ్య.

కిష్టడు అక్కడనే ప్రతిమలా నిల్చుండిపో యినాడు. ఏంపాలు పోలేదు. ఏంచేస్తాడు? వెం కటరామయ్యవుంటే నేను మందిచ్చినా పోతా దా?" అనుకొంటూ వెంకిటిదగ్గరకు నడిచాడు. పోయినవెంటనే గుండెలో చేయిపెట్టి చూచా డు. అలాచేవుంది. ఆ చిన్ని చేపమాని ప్రమిద దీపం వెలుగులో వెంకిటి కళ్లమాత్రం ముత్యాల్లా ప్రకాశిస్తున్నాయి. గాని నోట మాటరాలేదు. దేదీప్యమానంగా మెరుస్తున్న కళ్ళను చూచి కిష్టడు ధైర్యం తెచ్చుకుంటాడు. కాని నోట మాట రాకుండుటకు ధైర్యం జీతేస్తుంది.

వాలుగైదురోజులకు జ్వరం నిమ్మళించింది. కేముడి చల్లహాలి పోకింది.

## 6

పుష్యమాసం గడుస్తూవుంది. ఎండ మిడి మిడి గాస్తుంది. ఎక్కడజూచినా రైతుకృషికి ఫలి తమా అన్నట్లు వరిపైరు వ్రాలిపోయివుంది. పొలం అంతా బంగారువన్నెలా వరిపైరు మెరు స్తోంది. ఎవరినోట బట్టినా వరి చక్కగ పండిం దనే కోతలకు మొదలెట్టాలనిన్నీ అనుకోసాగారు.

కూలీలపాయా! గ్రామంలో కోతలు మగి శాయి. తప్పలుకూడా సామాన్యంగాలోబడ్డాయి.

కూలీలకు మంచి కూలీ దొరికింది. తలా తూ మెడు గింజలు చేరాయి. ఆకారణాన్ని వారికి పండుగరోజుల్లో కడుపునిండుగ మెతుకులు దొర కాయి. కూలీలు నిలవకేసికొన్న రూపాయలతో కొళ్ళు దెచ్చి పండెము వేసుక పోతున్నారు. కాని...

రాజయ్య పొలం అంతా కోతపడలా. వడ్లన్ని యెండి రాలిపోవాయి. మానికమలు వడ్లన్ని టిని కాకేయుకొచ్చాయి ఎంత నిదానించినా కూలీల దొరకలా. అందరూ Strike చేశారు.

రాజయ్య యిట్లు మూకంగా ఉంటే కార్య సాఫల్యం లేదనుకొన్నాడు. మాలపల్లె కొచ్చా డు. వెంకయ్యగృహానికేసి నడచి వెంకయ్యను పిలచి "ఒరే వెంకా! ఎందుకురా యింకా నా ప్రాణం తీస్తారు. అనాడు ఏదో ఆవేశంచేత వాన్ని అలా అన్నందుకు యీలా వేధించ వచ్చా. రండి! జరిగినవన్నీ మరిచిపొండి. ఏం అనుకోకండి" అని బ్రతిమాలుకొన్నాడు. అందరూ వస్తామని మాట యిచ్చారు.

మరునాడు పైరంతా ఒక్కనిమిషంలో కోత పడ్డది. కోతకోసి నంములకుగాను మాలలకు రామయ్య ఓతూము యివాం యిచ్చాడు, కూలి లకు కృతజ్ఞతకలిగి ఆయనమీద అనురాగం కలిగింది.

రాత్రి తెలవని తలంపుగా ఆకాశం అంతా మేఘాలచే ఆవరింపబడి, మెరుపులు మెరియు ఉరుములు, ఉరుముచు, తుపాను ప్రారంభ మైంది. ఆవాన మూడురోజుల వరకే కురిసినది. రాజయ్య పైరంతా నాశనం. లాభపడ్డదేమున్నది.

"అయొయ్యా! మొదటనే యీబుద్ధి యేలకొరిగింది కాదని రాజయ్య పశ్చాత్తాప పడ్డాడు.

మాట.

రాజయ్య మరెప్పుడూ హరిజనులతో కల హించినాడుకాదు.

—

సినీమా —— 2

# మన డైరెక్టర్లు

—భరద్వాజుడు—

గడచినవారపు సంచికలో మనవిచేసుకొన్న ప్రకారం, యిప్పుడు మన డైరెక్టర్ల విషయం కొంచెం తెలియజేసుకుంటూ మొట్టమొదటవారెలా వున్నారో చెప్పి, పిమ్మట వారెలా ఉండాలో చెప్తాను.

ఇప్పటికి చూచినంతవరకు మన దక్షిణదేశపు ఫిలిములను డైరెక్టు చేసినవారిలో నూటికి తొంభై మంది రాత్రికి రాత్రే డైరెక్టర్లుగా మారినవారు. ఇప్పుడు అందరూ డైరెక్టర్లే. నాలుగు కాసులు పోగు చేయడానికి శక్తివుండేవాడల్లా డైరెక్టరయ్యాడు. రెండు నెల్లు ఏ స్టూడియోలోనో లైట్లు మోసిన వాడుకూడ డబ్బుపెట్టేవాడుంటే డైరెక్టుచేస్తానంటాడు. కొంతమంది నాలుగు ఇంగ్లీషుపత్రికలు చదివి, తమకు తెలిసినవారి ఫిలిముల షూటింగు ఓరెండుమార్లుచూచి, నాల్గుముక్కలు (కట్ షాట్ ఫేడౌట్, ఫేడిన్, ఎడిటింగ్ యిత్యాదులు) నేర్చుకొని ఏ విద్దెముడ్డి పాడుచుకొనో లేక ఏ విద్యం అంగట్లో సంపాదించో లేక ఏ గనిగుంటల్లో దేవుకొచ్చో దాచిపెట్టుకొని గుట్టుగావున్న అమాయకులను నలుగుర్ని పైనచెప్పినముక్కలతో బెదరగొట్టి నమ్మించి లాలించి అరచేతులో వైకుంఠం చూపించి యీ వ్యాపారంలో దించి ముంచుతున్నారు. బొప్పికట్టినా తెలివిరాని మహాకార్లు మనలో ఇంకా చాలమందున్నారు. గొర్రె కసాయివాణ్ణేగా నమ్మేది? ఇటీవల మన డైరెక్టరు ప్రముఖులు మరో నాల్గుకొత్తముక్కలు నేర్చుకొని, చదువుకున్న వార్నికూడ డంగు జేసేస్తున్నారు. అవేమంటే (1) ఫ్లైబ్యాక్, (2) టెంపో, (3) వైపు, (4) మాంటేజ్, యీ మొదటి మూడు మాటలకు ఏ ఒకక అర్థమైన చెప్తారు గాని అసలా మాటేందంటే వారికే తెలేదు. ఏ డిక్షనరీలోకూడా కనపడదనుకుంటాను. అయితే యీమాట ఎలా పుట్టిందంటారేమిటి? ఎవడో గవ్యాదేశంలో ఈ మాటను పుట్టించి పుస్తకాల్లో కెక్కించాడు. మన డైరెక్టర్లలో నాలుగు పరంగీమాటలు కూసే వారు యీపదాన్ని పట్టుకొని సమయం చిక్కినపుడల్లా దాని భూపేరు తీసేస్తున్నారు. యీ డైరెక్టర్లలో నూటికి 99 మందికి నటించడం రాదు. నాటకం అంటె నేమో తెలేదు. కెమెరాలో చంపా టెంగ్ జరగేటప్పుడు ఏమవుతుంటుందో అసలే తెలేదు. సౌండు రికార్డింగులో ప్రిన్సిపుల్ ఏమో అసలే ఎరగరు. ఇక ఎడిటింగ్ సంగతి వారికర్థమే కాదుగదా! వారు ఏమి చేసినా మయ్యా — "డైరెక్టింగు" — అంటే ఏమిటి. పైన చెప్పినట్లు చెవులు తెగిన బ్రోమ్యాసర్లను పట్టేసి, వారిచేత డబ్బుకక్కించేసి, వారుసకక్కకపోతే, కంపెనీలో చేరిన నటీనటులమూలాన కక్కించవలసేది ఏదో ఒక పట్టణానికి తినకు కావలసినవారిని కమీషనులిచ్చిన వారిని పదిమందిని చేర్చుకొని ఏ విచ్చుయ్యచేతనో ఒకకథ వ్రాయించుకొని బయలుదేరిపొయ్యేది, అక్కడ ఒక స్టూడియో మాట్లాడుకొని అందులోవుండే క్యామెరామెన్, సౌండు యింజనీరు, స్టూడియోమేనేజరు తమ మహాంకాళ్ల చేత బక్షీసులు, బుద్ధులు అడిగించడిగినట్లుగా యిప్పించి, వారి అనుగ్రహం పొంది మెల్లగా ఓ లక్ష అడుగులఫిల్మ్ ఓ లక్ష రూపాయలు (పూర్వోక్తవారివి) తగలేసి తనపేరు ఆఫిలిం మీద అచ్చుగుద్దించుకొని, తనప్రియురాలి క్లోజప్పులు సందుదొరికిన చోటంతా తగిలించి ఆ పిచ్చబొమ్మలతో పత్రిక పేజీలనునింపి, దండెలెగరేస్తూ, పూరుచేరేది. ఏమ్మారా? ఇంత పనిచేయగలరండి మన డైరెక్టర్లు గాకపోతే.

'ఇంతే అయితే మేమూచేస్తాం' అని మీలో కొందరు బయలుదేరుతారు గాబోలు కొంపతీసి. నిజంగా చెయ్యాల్సింది కాదేకాదు. ఇందులో చేయబడిన పనులలో ఏదీ డైరెక్టరుచేయవలసిన పని గాదు. ఫిలింతీయటంలో పైచెప్పినరకం డైరెక్టర్ల చేత కానిపనులే. నిజమైన డైరెక్టరుచెయ్యాల్సినవి. (1) స్వతంగా నటించగల సామర్థ్యం (2) ఫోటోగ్రాఫీ టెక్నిక్, (3) రికార్డింగువిషయంలో ఏమేమి యెంతవరకు సాధ్యంఅనే విషయం (4) ఎడిటింగు స్వంతంగా చేయగల యోగ్యత, (5) కల్పనాశక్తి (6) సంగీతంలో కొంచెం రసికత, జ్ఞానమున్నూ, (7) పూర్తిగా భాషాజ్ఞానం (8) వకా సీనేరియో వ్రాయుటకు పూర్తి టెక్నిక్కు తెలిసియుండుట, (9) నిర్వాహణశక్తి అత్యంత ఓర్పు, ఓపిక మొదలగు గుణములు. ఇన్ని లేక పోతే డైరెక్టరు పదవికి పూర్తిఅర్హత లేదన్న

## వై. వి. రావు గారు

మాటే. ఇన్నీ యీనకే తెలిసుంటే మిగతవారంతా ఎందుకూ అంటారు గావాలె? వకే మాట అందరి పనులను డైరెక్టరొకడే చేయజాలడుగా! అతేగాక కిందివారుచేసేది సరేనా కాదా అని తెలుసుకు నేందుకు, తప్పయితే చెప్పిసరిగ్గా చేయించేందుకు గాను యిన్నీ తెలిసివుండాలనటం, తనకూ తెలియక క్రిందివారూ పూర్తిగా నేర్పరులు గాకపోతే ఫిలిం మొత్తంమీద పెద్దదెబ్బతింటుం దికదా? పైనచెప్పినవన్నీ ఎందుకు కావాలి అనేది రుజువుచేద్దాం.

### నటనా సామర్థ్యం——

ఒక్క ఉపమానం చాలు దీనికి. అయ్యావారికే వ్రాయగ రకపోతే పిల్లకాయలకేలా చెప్పతాడు? అంతా గ్రహించి మాట్లాడుతూ కోటిసార్లు చెప్పి చేయిస్తామంటె సాధ్యమా? అందరు క్రేలు మాసితే చెయ్యమంగేవారుగా వుంటూరా నటులు? తెలుసుకోలేని వారికి చేసి చూపించాల్సిన మేస్టరు వాడు? "ఒక్కమారు చేసి చూపిద్దురూ" అని ఒక ఆక్టరంటె చేసే చేసనట్టుంటే ఆక్టరని డబ్బిచ్చి నెత్తిందుకు తెచ్చుకున్నానన్నాడట' ఒక డైరెక్టరు ప్రసుకుడు. "అంతా మాకే తెలుసుంటే నీవెందుకిక్కడన్నాట్ట" ఆ నటశేఖరయ్య. ఇలాంటి ఘట్టాలు సాధారణంగా మన సెట్టింగులలో చూస్తున్నాం. ఈనాటి డైరెక్టర్లు రిహార్సల్సు చేయటమేమిటో ఎరుగుదురా? నటులనంతా ఒకచోట చేర్చడం పాఠాలొప్పగించుకోవడం, వుండే పాటలు పద్యాల్ని పాడించడం, తేవపోవడం (మధ్యలో కాఫీలు ఫలహారాలకు కొరవలేదుకెండి) ఇక షూటింగు విషయం చెప్పవసరమే లేదు.

ఒక పాటలో యిద్దరు నటులుంటారు. అందులో ఒకడికి పాడ్డంటుంది. రెండోవాడి కంఠం పాడ్డంలేవాడితో "ఆమాటలనేసి నీవుసాపా మీద కూర్చో" అని డైరెక్టరుగారు చెప్పేటప్పుడు సిగరెట్టు కాలుస్తు "రెడీ. లైట్స్ - క్యామెరా" అంటుండగా రెండోవాడు మళ్ళీ "నేనింకేదో కూర్చో లండీ, అంటాడు. "నీకేముంది? వీరనాట చెప్పేది పూరిక వింటూవుండు చాలు" అని డైరెక్టరుగారి ప్రత్యుత్తరం. పాటకు వినడమే అక్కరలేదు కాబోలు? ఏమీ లేకపోతే ఆ రెండోవాడు రెండెలో ఎందుకు?

ఏదో ఆక్టరు ఏదో వేళలో సీనులోకి రావలసి వస్తుందో డైరెక్టర్లకే తెలేదు. ఒక పెద్ద సీనుంటుందనుకోండి - అందులో ఏ పదిమంది నటులో వస్తారనుకోండి - అందరు మొదటి నాలుగైదు పాటల్లోరాక, ఒకరుగా, ఇద్దరుగా ముగ్గురుగా, యీలా అప్పుడప్పుడు సీనులో ప్రవేశించి సినిమాకు అందరితోను ముగిసేటుగుంటుందనుకోండి. ఈలాగున్నాసరే అందరు వేషాలు వేసుకొని తయారుగవుండేవారు సీను మొదలెట్టగ పోవడం, మొదటినుంచి పనిలేని వారు కాదికాది వారు ప్రవేశించాలిపొచ్చే వరకు మొదటి మేకప్పులు మాసిపోవడం, యీలాంటి అకృత్యాలు మెండు.

### ఫోటో టెక్నిక్:——

దీనిలో పూర్తి నిపుణుడు కాకున్నా, తన ఫిలిం తీస్తుంటే క్యామరాతో దానిలెన్సులతో వివిధములైన షాట్లను తీయవచ్చును అనే విషయమైనా యితనికి తెలిసుండాలి. ఏదైనా ఒక కష్టమైన "ట్రిక్ షాట్" తియ్యాల్సొస్తే, పోమలతనం చేతనో శ్రద్ధలేకనో, లేక చేతగాకనో, ఒక్కొక్క క్యామరామాన్ యీ క్యామరాలో అది వీలుకాదు అంటాడు, అప్పుడేమి తెలియకుంటే ఆ పాటను ఆసాంతంగా వదిలివేయడమో, లేక ఫోటోగ్రాఫరు చెప్పేలాగు మార్చుకోడమో, అభినయ మరో ఫోటోగ్రాఫరును తెచ్చుకోవడమో జరగాలి. ఈ అభినయని మాత్రం బొడుగ స్టుడియోలలో సాధ్యం గాదు.

ఒక పాటలోనే సీనులోవుండే నలుగురు నటులకు పనులుండి అందరినీ చూపాలిసొస్తుంది. అప్పుడు తన అభిప్రాయాన్ని ఫోటోగ్రాఫరుకు తెలిపి ఆ పాటను తీయిస్తాడు. అంతా అయిన తర్వాత ట్రయిలులో తన మనసులోని అభిప్రాయంలాగు పాటుండదు. ఏమంటె అదిఅంతే అంటాడు. క్యామరా మనిషి. డైరెక్టరుకే లెన్సుల విషయం కొంత తెలిసుండివుంటె నటులముకొంచం దగ్గర దగ్గరగా నిలిపి ఫలానా లెన్సువేసితియ్యి. నీవు పెట్టిందేదేదో సరిగారేదని పాటతీసేముందు గానే చెప్పియుంటాడు. ఈవిషయాలు తెలిసుంటే పనివారు చెప్పే సమాధానాలకు లొంగియుండాలి? కొనుండాలి. ఒకమాటు పాడపాటున ఒకపని తెలిసిన ఫోటోగ్రాఫరే కొంచెం పాకనతోలి గిన పాటు తీసాను. ట్రయిలులో డైరెక్టరును ప్రొప్రయిటరు యీ పాటేలాగుందేమన్నాడు. ఇది "గాన్" చేసి తీయబడింద నేన్నె పొప్పులిపెట్టు అంటారు. యీకాలంలో యిదే కావాల్సింది, అని డైరెక్టరు తీర్మానంచేశాడు. నేను ఫోటోగ్రాఫరు మూలంగా యీకాన్నుండి నవ్వుకున్నాం ఎప్పుడూ బయలుగా.

మరో సెటింగులో మొదట ఒక లాంగ్ షాట్ తీస్తారు. వెంటనే ఒక నటుడి క్లోజప్ తియ్యాలని అన్నాడు డైరెక్టరు. వెంటనే క్యామరాను కదిలించకుండానే దాంట్లో ఏదో మా[illegible]

> వచ్చేవారం
> "మన ఆక్టర్లు"
> అనే వ్యాసం ప్రచురిస్తాము.

లేదీ అన్నాడు ఫోటోగ్రాఫరు. డైరెక్టరుకేమీ తోచక క్యామరాను మార్చకుండానే లెడీ అంటాడేం ఆ షేటప్పటికి లెన్సు తీసి సరేనా, నీవానటుడికి చెప్పాల్సింది చెప్పకుండు అన్నాడు ఫోటోగ్రాఫరు. యీ వాక్యాడం చాలామందికి వినిపించకుండేట్లే జరిగింది. ఒక నటుడు వెంటనే ఏంటండి అయ్యవగో నారిస్తున్నారు అని అడిగేసరికి డైరెక్టరన్నాడు నేనిక కష్టమైన ఆంగిలిన్యాను. వాడిచేతగాక ఏదో మా సంజాయిషీ చెప్పాస్తాడు 'సుంకు' అనేమ, ఇందులో "సుంకు" ఎలగో తెలుసుకోన్నారా?

మొన్న మరో డైరెక్టరుతో "మరిస్టార్టేమా టండి." అని అడిగాడు ఫోటోగ్రాఫరు "క్లోజప్ తీసాంకదు మరిమిడ్ షాట్ తియ్యి" అనతలంగాను పాటుకుపోకాం. అన్నాడా మహాశయుడు. ఈ యాశాస్త్రంలోవుందో ఆయన్ను పుట్టించిన భగవంతునికే తెలుసు.

సాధారణంగా స్టుడియోలను బాడుగకు తీసుకొని ఫిలిములు తీసేప్పుడు ఆ స్టుడియో పనివారికి అంతగా శ్రద్ధవుండదు. ఒక్కొక్క నటుడికి నటికి కొన్ని ఆంగిల్సులోనుంచి తీస్తేనే అందంగా వుంటారు. ఈకిటుకు డైరెక్టరుగారు తెలుసుకొని వుండాలి. కొందరు డైరెక్టర్లీ విషయం తెలిసికూడా క్రోధంచేత కొందరికి పనికి రాని ఆంగిల్సియిచ్చి పాడు చెయ్యడం కద్దు. ఇది తన తలపైతానుమన్ను కొట్టుకున్నట్లు. ఈలాంటి విషయాలు కొల్లగాచెప్పొచ్చు. ఇవన్నీ డైరెక్టరుకు తెలియాలంటారా లేదా? తెలీకపోతే క్రింది పనివారి నాశ్రయించుకొని వారి మోచేతులక్రింద నీరు తాగకతప్పదు.

### రికార్డింగు:——

మన ఫిలిములకు రికార్డింగు చేసేవారందరు గూడా చాలవరకు భాష రానివారు. వీరికి సందర్భా లర్థంకావు - ఏ సమయంలో ఏ మాటకెంత శబ్దమివ్వాలనేది తెలుసుకోలేరు. సందర్భానుసారంగా మాటమందే భావాన్నిబట్టి దాని ధ్వని మారుతుంటుంది. ఇది నటుడైన డైరెక్టరుకు తెలుస్తుంది. రికార్డిస్టుకు భాషరానందున తెలియనే తెలియదు - నటుడుగాని డైరెక్టరు యీలాంటి సందర్భాలలో డింకకొడతాడు. సాధారణంగా తమపని బాగుందనిపించుకునేందుకుగాను రికార్డిస్టు అందరు నటులను అన్ని డైలాగులను బాగా అరచి చెప్పమంటాడు. అన్ని డైలాగులను ఆలా అరుస్తుంటే నగ్గయ్యగారికిన్ని ఆక్టర్లకు వ్యత్యాసమే వుండదు. ఒక్కొక్కప్పుడు రహస్యాలలో నిట్టూర్పులలో తియ్యాలిసొస్తే డైరెక్టరు ప్రముఖు దేమిడ్ షాట్ పెట్టించి తియ్యమంటాడు. ఆలాంటి పాటలో మైక్రోఫోను కొంచెం దూరమౌతుంది నటుడికి. అప్పుడు బాస్తి శబ్దం చెయ్యమంటాడు రికార్డిస్టు. వాడసెట్టు అరచి రహస్యం మాట్లాడితే "......టి నారి ర హ స్య . రా చా యి." లేక మాట్లాడాల్సిన గతిగా మాట్లాడితే రికార్డిస్టు తన మైక్రోఫోను యొక్క బిరదాను పూర్తిగా తెరవాలి. అప్పుడు నటుడికి హాస్యమేగాక వాతావరణంలో వుండే అన్నికళా[illegible] (గ్రౌండు నాయిస్) కూ[illegible] దుకే మైకుయొక్క[illegible] కొంచం తెలిసు[illegible] తియ్యమని మైకు[illegible] దగ్గరగా పెట్టి[illegible]

## కోటపోలూరు పెండ్లి 40.

కోటపోలూరు వాస్తవ్యులు శ్రీ బద్దిపూడి పేరా రెడ్డిగారి మేనల్లుడు చి॥ తిపమాల వెంకట రమణారెడ్డికిన్ని, కాటూరు వాస్తవ్యులు శ్రీ దుబ్బల వెంకట రాఘవరెడ్డిగారి కుమార్తె సౌ॥ వెంకట రత్నమ్మ గారికిన్ని, కోటపోలూరులో 6 తేది జరిగిన వివాహ సందర్భమున జమీన్ రైతు పత్రికకు చెరి రు 20 లు కట్నము దయ చేసిరి.

భగవంతుడు వధూవరులకు ఆయురారోగ్యముఖ ముల నిచ్చుగాక.

—పత్రికాధికారి.

జమీన్ రైతు

6-9-1940

## ముస్లింలీగు వైఖరి.

———

ముస్లింలీగు నాయకుల కేం కావాలె. దేశస్వాతంత్ర్యం కావాలెనా? అట్లయితే, అందుకోసం కృషిచేస్తూవుండే ఇతెర ముస్లిం సమస్థలతోనూ, కాంగ్రెసు మహాసభతోనూచేరి పోట్లాడవలె. ఒకరిద్దరి పెద్దలకు పదవీవ్యామోహంవుంటే రాజాజీ సూచనను అంగీకరించి, జిన్నాకారిని జాతీయ ప్రభుత్వ ప్రధానిగా జేయకూడదా? అట్లాకాక అందులోని తాలూకుదార్లు, నవాబులు, తమపలుకుబడిని అనిచ్ఛిన్నంగా నెరవేర్చుకుని సాగించు కోవాలంటే అది సాగేపనిగాదు. బ్రిటిషు ప్రభుత్వం ఇన్నాళ్లదాకా పీళ్లందరిని ప్రజావుద్యమంయొక్క దండయాత్రనుండి కాపాడుతూవచ్చింది. ఇప్పుడా బ్రిటిషు ప్రభుత్వమే ప్రజావుద్యమానికి ప్రజాభిప్రాయానికి అనుగుణ్యంగా ప్రవర్తించుకోవలసినసమయం వచ్చినది. అందువల్ల ఏదోవిధాన ప్రజలచే మభ్యపజచి, మసిపూసి మారేడుకాయ జేయవలసిన అగత్యం వచ్చింది. ప్రజలను మోసగించడానికి మతంకంటె గొప్పసాధనం వేరే ఏమున్నది.

టర్కీలో ఇట్లాగే మొదట్లో జరిగింది. ముస్తఫా కెమలుపాషా పక్షంవారిని మతద్రోహులక్రింద పరిగణించమని సుల్తాను మతగురువులు కలిసి శాసించారు. ముసల్మాను ప్రజానీకంకూడ [illegible] . అజాదు ముస్లిం [illegible] న్నది. ఇంకా [illegible] గించాలె. స్వా [illegible] ప్లిం ప్రజా

## మన పెద్దాసుపత్రి సంగతి

———

ఆస్పత్రులుండేది రోగులకు చికిత్సచేయడానికి అందులో ముఖ్యంగా బీద రోగులకు. సాధారణంగా ఇందుకు యించుమించు వ్యతిరేకంగా ఆస్పత్రుల్లో జరుగుతూ వుండడం చాలాచోట్ల మనంచూస్తూ వుంటాము. అయినా దానికి ఒకపరిమితి వుండాలె. పేదప్రజలందరివద్ద వసూలుచేసిన ప్రభుత్వ పన్నులోనుండే గదా ఆస్పత్రి పోషణజరిగేది! మా కంపోజిటరు లేటు సుబ్రహ్మణ్యం విషయంలో జరిగిన అనాదరణ విషయమై వేరొకచోట వివరములున్నవి. ఇటువంటివి జరగకుండా అధికార్లు తగుజాగ్రత్త వహించాలె. సుబ్రహ్మణ్యం విషయంలో తగుజాగ్రత్త మొదటినుంచీ వహించియుంటే ఆస్పత్రి వారిని ఎవ్వరూ ఏమనడానికివీల్లేదు. ఇప్పుడో నిందల పాలౌతున్నారు. పబ్లికు హాస్పత్రిలోని పబ్లికు సర్వెంట్లు పబ్లికు విషయమై తగుశ్రద్ధహించేటట్లు ఇకమీదనైనా అధికార్లు చేయగలరని ఆశిస్తున్నాము. దీనివిషయమై విచారించేందుకు శ్రీ ఓ. వెంకటసుబ్బయ్య యం. ఎల్. ఎ. గారి అధ్యక్షతన ఒక కమిటీ ఏర్పడియున్నది. విచారణకమిటీ రిపోర్టు ప్రచురణ అయినతర్వాతకాని, అనాదరణ చూపిన వారియెడల ఎటువంటి వైఖరి అవలంబింపవలెనో చెప్ప నవసరంలేదు.

———

## ట్రెయినింగు స్కూలు విద్యార్థుల గొడవ

ఇద్దరు విద్యార్థులు నాల్గురోజుల క్రిందట్రెయినింగు స్కూలులో నుండి డిస్మిస్ చేయబడ్డారు. ఇందలి విషయ వివరమంతా ఈసారి పత్రికలో పాఠకులు తెలుసుకుంటారు. నిజంగా విద్యార్థులు నేరస్థులని అంగీకరించినప్పటికీ, వాళ్ల భవిష్యత్తునంతా నాశనంజేసే పనికి విద్యాధికార్లు పూనుకోవడం శోచనీయం.

అట్లాగాక నిజానికి ఉపాధ్యాయుల పక్షాన తప్పిదంవుంటె, అపలీచర్య హాత్తుగా అన్యాయం. విద్యాధికార్లు తిరిగి ఆలోచించి డిస్మిసలు ఆర్డరును ఉపసంహరించు కుంటారని ఆశిస్తున్నాము.

———

### శ్రీ కొప్పరపు సోదరకవులకు సన్మానసభ - నెల్లూరులో.

తే 8-9-40 ది ఆదివారము సా॥ 4 గం॥కు పురమందిరమున కొప్పరపు సోదర కవులకు సింహపురి పౌరసమాజసభ జరుగును ఎల్లరువిచ్చేయ ప్రార్థితులు.

—ఆహ్వానసంఘం.

## నెల్లూరు ముచ్చట్లు:

—విమర్శకుడు.

### అమ్యూజ్‌మెంటుపార్కు.

మూపరెంటెండెంటు కోగ గారూ! ఇది కర్తిలేని నిరర్థమైన జానపేలని స్పష్టపరచేస్తున్నాము. అబ్బా! ఎంతమంది పేదపిల్లకాయలు యీ గాలి దంలోబడి మగ్గిపోతున్నారో ఒకమాటు దర్శిస్తే తమకే తెలుస్తుంది.

### జిల్లాబోర్డు మీటింగు.

బహుశా యీనెల తే 28 ది ప్రాంతం జరుగవచ్చును. జిల్లా రాజకీయ మహాసభకూడా యీ తేది ననుసరించి జరుపవున్నారు. కావున తేది రేపో రెల్లుండో ప్రకటిస్తారు.

### పిడూరు భూములు.

పొణకావారినుండి, కొండారామిరెడ్డినుండి లక్షలు మ్రింగిన పిడూరుభూములు ఎస్టేటువారి స్వాధీనమై యుండినవి. నాటినిప్పుడు ఎస్టేటు రోగ్గి బల్మూరు సుబ్బరామయ్యగారికి 4 వేల శిస్తులో పట్టాయిచ్చారట. లావూ-దీగా, వెనక ప్రేమయంకొద్ది తప్పింముకో దానికి చేపినతంతు కాబోలు? ఓ కేకరాల ప్రాతా తెలుగని ఎస్టేటా! సూర్యోదయమైనప్పుడు యీమంచు గుమారా లడ్డమా?

### కనిగిరి హైస్కూలు.

జిల్లా ప్రెసిడెంటు, డి. యి. ఓ., ఇంజనీయరు, డి. హెచ్. ఓ. గారలు మాలకొండారెడ్డిగారి యింటిని స్కూలుకు తీసుకొనే విషయం నిర్ణయించడానికి తే 10 ది కనిగిరి పోతున్నారు.

ఈ విషయ పరిష్కారంలో బోర్డుకు సరియు జాన్తరేకాని వ్యక్తి ద్వేషాల పరిగణించ నవసరం లేదని నామనవి.

కట్టినయిల్లు సరిసగా వస్తవి. ఎస్టేమెట్లు మీద ఆధారపడక లోకధర్మంమీద ఆధారపడి ధరకు దర్చండి.

కట్టడం లేకపోతే స్కూలు నిలవదనీకూడా కాంగ్రెసు పెద్దలు గమనించడం అవసరం.

### ఘోర జప్తీలు.

వెంకటగిరి ఎస్టేటు రైతులదుంపదెంపి జప్తీలు చేస్తున్నది. ఆకలకు పశుగ్రాసమైన గడ్డివాములు కూడ జప్తిచేసి లబలబలాడిస్తున్నారు. ఇవి చట్టప్రకారం జప్తి చేయకూడదు. అయితే వెంకటగిరి అక్రమదోరణనానికి న్యాయాన్యాయాలెక్కడివి. రైతులారా! సూర్యోదయం కాబోతున్నది. ఓపికబట్టండి!

———

### డి. సూర్యభగవానులు.



జమీన్ రైతు పత్రికా మద్రాసు బ్రాంచి మేనేజరు. పీరు పూర్వ్యం రేసన్నపుడు యిల్లు సోదాచేసి యీకేనో గ్రంధాలు కొరకాయని అరెస్టుచేసి, కేసుపెట్టారు. ఈమధ్య నే వారిని మీద నిర్దుషిగాచేశారు.

## స్టుడియో వార్తలు

———

**బారిస్టరు పార్వతీశం.**

ఈ బారిస్టరు పన్నీరుశల్యం గారక్కడ సినిమా ఎక్కాడుకాబోలు? ఎక్కడా పీర్నిగురించి ఆనుకోవేవారే కన్పడటంలేదు.

**బాలనాగమ్మ.**

డైరక్టరు నరసింహారావుగారు 'బాలనాగమ్మ' స్థూటింగు పూర్తిచేశారు. అక్టోబరు మధ్యలో విడుదల కృధముకావ్చు.

మోహినీ ఫిల్ముకారి సూత్రధారి కమలాబాయి అత్యద్భుతంగా నటించిందంటే నమ్మిసట్టు అంగీకరించాలనిందే. ఇక లక్ష్మీ, సూర్యకుమారి హనుమంతరావు, మున్నగువార్లు చక్కగా నటించారంటే చెప్పుకోవాలా!

—ఒకవిలేకరి.

**రైతుబిడ్డ.**

రైతుబిడ్డఫిలిము చాలాచోట్ల నిషేధింపబడ్డ విషయం తమకంతా తెలిసిందే. దీన్ని గూర్చి తిరుగా చర్చించుటకు ఫిలింబోర్డు సభ్యులంతా 3 తేది సమావేశమయ్యారు. వారినిర్ణయం ముందు తెలుపుతా మింకు.

### నెల్లూరుకుకీర్తి దెచ్చినవారు.

కాలచక్రంవారి కీచక వధ టాకీలో నటించి ఆన్ధ్ర గౌరవం నిలుపుకున్న ఆక్టరు శివకామయ్యగారిని, కుబేరాపిక్చరు లిక్విడేషనుకు హైకోర్టులో పిటీషను పెట్టిన ఆక్టరు రామాపోలు సుబ్రహ్మణ్యంగారిని మేము అభినందిస్తున్నాము. వీరిని ఎవరైనా ఫిలిములకు బుక్కు చేసేటప్పుడు ఈ కోపాలను మరచిపోదురుగాక యని మామనవి.

———

## కాశేశ్వరరావు - గోపాల రెడ్డిగార్ల ప్రచారము

శ్రీ ఏ. కాశేశ్వరరావు, శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగార్లు ఈనెల తే 3, 4 దుల్లో, నెల్లూరులో తిప్పరాజు సత్రంవద్దయు, టౌనుహాలుపేటలో పెద్ద బహిరంగసభల్లో కాంగ్రెసు ప్రచారపు ఉపన్యాసములు చేసిరి.

ప్రస్తుతం జరుగుచుండే సంగ్రామములో బ్రిటిషువారి ఆదర్శములేవి, యని కాంగ్రెసు ప్రశ్నిస్తే, సదరు ఆదర్శములు మన భారతదేశమునకు వర్తించవని పోకవైపున చెప్పుచూ, మరొకవైపు మనదేశ అనుమతిలేనిదే, యుద్ధములోనికి లాగివున్నారు. యుద్ధానంతరం స్వరాజ్యమిచ్చేమని, మాటయిస్తే సహాయము చేస్తామని, కాంగ్రెసు సహృదయ్యతను చూపితే, వైసరాయి ఆ మెటీగార్లు మన సౌదార్యాన్ని నిరాకరించుటయేగాక, వైటుపేపరు స్టేటుమెంటు బయటపెట్టిరి. ఇది పాతలోగారిమే.

ఇట్టి పరిస్థితుల్లో గౌరవప్రదమైన రాజీ జరుగుపటుల కనుపడలేదు. నవు తే 15-9-40 ది వార్ధాలో జరుగబోవు అఖిలభారత కాంగ్రెసు కమిటీలో కర్తవ్యము తీర్మానించబడును. అందుకు దేశీయులు సర్వసిద్ధముగా నుండవలెనని, గంభీరోపన్యాసములను గావించిరి.

—ఒక విలేకరి.

———

## నెల్లూరు మున్సిపల్ కవున్సిలర్‌పై క్రిమినల్ కేసు.

నెల్లూరులోని బాలకృష్ణారెడ్డి యనువాడి సంఘంలో వుండే షర్మా ముత్యాలు అను యీనావానినియింట్లో అక్రమంగా దూరి, ముందు ఏదో బుతో కొట్టివారని నెల్లూరు సబ్ మేజిస్ట్రేటు కోర్టులో ఆనం వెంకటరెడ్డి (మున్సిపల్ కౌన్సిలర్) రామకృష్ణారెడ్డి గార్లమీద ఇండియన్ పీనల్ కోడ్డు 452, 448, 323, సెక్షన్లక్రింద క్రిమినల్ కేసు 4-9-40 తేదిన చేయబడి ఫయిల్‌కు తీసుకోబడినది.

# పెద్దాసుపత్రిలో అనాదరణ నిరసనసభ

జమీన్ రైతు కంపోజిటరు పి. సుబ్రహ్మణ్యం నెల్లూరులో గవర్నమెంటు పెద్దఆసుపత్రివారి అజాగ్రత్త వల్ల చనిపోయినందుకు, నిరసన తెల్పుతూ, పుర వాసుల తరఫున తిప్పరాజు సత్రంవద్ద 31-8-40 తేది సా॥ 6 గం॥కు శ్రీ జవ్వాజి సుబ్బరాయ గుప్త (డక్కన్ ఐక్య సంపాదకుడు) గారి అధ్యక్షత క్రింద ఒక బహిరంగసభ జరిగింది. శ్రీయుతులు నెల్లూరు వెంకట్రామానాయుడు, ఇంద్రగంటి సుబ్రహ్మణ్యం, చుండి జగన్నాథంగారలు మాట్లాడిరి. సభాప్రారంభంలో సుబ్రహ్మణ్యం అన్నగారు క్రింది తన స్టేటుమెంటును చదివిరి.

మా తమ్ముడు పి. సుబ్రహ్మణ్యానికి కాలులో గుల్ల లేచి జ్వరం రాగా 27-8-40 తేది ఉదయం 8½ గంటలకు నెల్లూరు గ. పెద్దాసుపత్రికి తీసుక వెళ్లాము. అడ్మిషన్ ఫారమును రైటరుకు చూపించగా "ఉండెహో తొందరేం, అన్నాడు మొరటుగా! సదరు ఫారము వ్రాసేటప్పటికి 10½ గంటలైంది. రోగిని బెడ్ మీదకు చేర్చమన, లోటి వాడు ½ గంట ఆలస్యము చేసి వచ్చాడు. అతని సహాయముతో కుర్చీలో నాతమ్ముని నెం 8 రు బెడ్ లో చేర్చాము. రెండుగంటలదాకా డాక్టరు రాలేదు. మేము భోజనానికి పోయి మాఅక్కను రోగివద్దకు పంపినాము. ఆసమయంలో డాక్టరు వచ్చి "యీ పక్కమీద ఎవరు పడేయ్యమన్నారు. అవతలి బెడ్ లో వేయమనేవటి? మాఅక్క, ఎవ్వరూ లేనందున, నొక్కతే మాతమ్ముణ్ణి ఆ మంచంమీద వుంచిందట. ఇంతలో మరల ఆ డాక్టరువచ్చి యింకా యీపక్కలో వుండారా అని రోగినికూడా దూషించి పెద్దగా అరిచాడట. ఆ అరుపులకు మాఅక్క ఏడ్చుకుంటూ ప్రయాసంమీద యింకో పడకమీదకు చేర్చిందట.

నేను ఆసుపత్రికి 3 ఘం॥ లకు రాగా జరిగిన సంగతియు, 2 గం॥ లకు మందిచ్చారనియు, చెప్పింది. మేమిద్దరం ఏడ్చుకున్నాం. ప్రమాదావస్థలోవున్న మాతమ్ముడు డాక్టరు కనుపడినప్పుడల్లా అదిరిపోయేవాడు.

రాత్రి 12 గంటలకు నాతమ్ముడు తబ్బిబ్బు మాటలు మాట్లాడ సాగినాడు. నేనుభయపడి, నర్సువద్దకు పరుగెత్తి చెప్పుకుంటే, నామాటలు వినక గొణుక్కుంటూ పోయింది. నాతమ్ముడి తత్వం క్షణక్షణానికి అపాయకరమౌతూ వుండింది. కాని దిక్కుమాత్రం తక్కువౌతూవుండింది కడకు, ఉదయం చనిపోయినాడు.

ఇక్కడనే బీదరోగులమీద యింతనిరాదరణ వుంటే, యిదిమాబోటివాండ్లకు యమపాశ్యమేనని తెలుస్తాను.

ఈ విషయము గురించి విచారించుటకై శ్రీ ఓరుగంటి వెంకటసుబ్బయ్య ఎం. ఎల్. ఏ, ముత్తరాజు గోపాలరావు, మన్నేపల్లి హనుమంతరావు, (మునిసిపల్ కౌన్సిలర్లు) కమిటీగా ఏర్పాటు చేయబడినైనది.

సుబ్రహ్మణ్యం గారి కుటుంబానికి సానుభూతి తెల్పుచు తీర్మానించబడినైనది.

## రోగిని చూడబోతే పీలుకొడనుట.

ఆగష్టు 27 తేది సాయంత్రం 7 గం॥ లకు ప్రమాదంలోవున్న మాస్నేహితుడు పి. సుబ్రహ్మణ్యాన్ని చూడబోతే **R.M.O.** పరోక్షమున్న, అనుమతియివ్వక, లోటివానితో మమ్మల్ని బైటకిపంపి వేయమన్నారు. ఎమర్జెన్సీ (అవసర) కేసులను చూచేపక్క మాకువున్నమా, మేము బయటకు గెంటబడ్డాము.

ఆర్. రామలింగ్,
జి. శేషారెడ్డి.
కె. పెంచలయ్య,
జమీన్ రైతు కంపోజిటర్లు.

# ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం

## నిడుబ్రోలులో సమావేశం.

కాంగ్రేసు వెంటనేపోరాటం సాగించాలి - డిటెన్యూలకు అలవెన్సు ఇవ్వాలి - కిసానునాయకుల ప్రశంసించుట.

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ సాధారణ సభ్యుల సమావేశం నిడుబ్రోలు రామానీడు విద్యాలయంలో శ్రీమతి గొగినేని భారతీదేవి రంగాగారి అధ్యక్షతను జరిగింది. మార్చిలో జరిగిన పళాసా కిసాను మహాసభ తర్వాత యిదే ప్రథమ సాధారణ సభ్యుల సమావేశం. ఈలోపల రాష్ట్ర రైతు సంఘ అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు శ్యాంబాబు, కొమ్మారెడ్డిగార్లు అస్తమించారు. భారత కిసాన్ నాయకులు ఆచార్యరంగా, స్వామి సహజానంద, ఇందులాల్ యాగ్నిక్ గార్లను ప్రభుత్వం జైలులో పెట్టింది. అనేకమంది యితర కిసానునాయకులను నిర్బంధించింది. ప్రతిదినమూ నిరంకుశ విధానము పెరిగిపోవుచున్నది. ఇట్టి క్లిష్టపరిస్థితుల్లో సమావేశమైనది, ఆంధ్రకిసాన్ సభ నిడుబ్రోలులో.

### కిసాన్ నాయకులు - సానుభూతి.

కీర్తిశేషులైన కిసాన్ నాయకులు శ్యాంబాబు కొమ్మారెడ్డిగార్ల అకుంఠిత నిష్కల్మష రైతుసేవకు కృతజ్ఞత తెల్పుతూ వారి అకాలమరణానికి విచారం తెల్పి ఆంధ్ర కర్షక కార్మికులతో పాటు దుఃఖసముద్రంలో మునిగియున్న వారి కుటుంబమునకు సానుభూతిని తెల్పింది.

కిసాను ఉద్యమమునకు సానుభూతితో సహాయపడుచున్న శనివారపు సుబ్బారావుగారి యొక్కయు కాంగ్రెస్ నాయకురాలైన వేదాంతం కమలాదేవిగార్ల మరణమునకు విచారము తెల్పుతూ వారికుటుంబాలకు సానుభూతి ప్రకటించింది.

ఖాళీఅయిన అధ్యక్ష స్థానమునకు శ్రీమతి భారతీరంగా గారిని, ఉపాధ్యక్ష స్థానమునకు కృష్ణాజిల్లా కిసాన్ నాయకులైన శ్రీ కామినేని వెంకటసుబ్బయ్యగారిని ఏకగ్రీవంగా ఎన్నుకొనిరి.

### రష్యాధోరణి

అంతర్జాతీయ పరిస్థితులను చర్చించినతర్వాత కిసాన్ సభ, యుద్ధప్రారంభంనుండి నాజీ, ఫాసిజంలను ఎదుర్కొంటూ, తన రాజ్యాన్ని కాపాడుకుంటూ తన కూలీరైతు రాజ్యాంగవిధానాన్ని బలపర్చుకుంటూఉన్న రాజకీయ పంథాను చతురతను హర్షించింది. జర్మనీ నాజీ దౌర్జన్యాన్ని తీవ్రంగా ఖండించింది. ఫాసిస్టువిధానం రైతుకూలీలను ముఖ్యంగా తీవ్రంగా ప్రతిఘటించింది.

### డిటెన్యూలు - అలవెన్సు.

జాతీయ సమరాన్ని నిర్భయంగా సాగిస్తున్న తీవ్రవాద నాయకులైన సుభాసుబోసు, ఆచార్య రంగా, వగైరా నాయకులను డిటెన్యూలను, నిర్బంధింపబడిన రైతు, కూలీ, నాయకులను [illegible]. విచారణ లేకుండా డిటెన్యూలుగా పెట్టుటను ఖండించింది. అట్టివారి కుటుంబాలకు అలవెన్సు ఇవ్వటం ప్రభుత్వ కర్తవ్యమని ప్రకటించి వారిని కోర్టుద్వారా శిక్షించమని కోరింది. ప్రస్తుత పరిస్థితులలో నిర్బంధింపబడిన నాయకులందర్నీ విడుదలచేసి జాతీయవాంఛను తీర్చి హిట్లరును ఓడించుటకు పూనుకోమని బ్రిటిషును హెచ్చరించింది.

### కాంగ్రెసు - జాతీయసంఘర్షణ.

హరిపురం, రాంఘర్, కాంగ్రెస్ తీర్మానాలను అటకెక్కించి [illegible] గౌరవ హీనములైన వైస్రాయి ప్రకటనలు, రాజీ ప్రయత్నాలకు అధిక ప్రాముఖ్యత యిస్తూవుండే ప్రస్తుత కాంగ్రెసు వైఖరిని ఖండించింది. వెంటనే హరిపుర రాంఘర్ తీర్మానాలను అమలు జరిపించుటే కర్తవ్యంగా పెట్టుకోండి, ఇటీవల వైస్రాయి ఇండియా సెక్రటరీల గౌరవహీనమైన ప్రకటనలకు సరియైన జవాబు కావాలని భారతకాంగ్రెసును హెచ్చరించింది.

తర్వాత యిప్పటి అసాధారణ పరిస్థితులలో రైతుకార్యక్రమాన్ని నిర్విఘ్నంగా సాగించుటకు గాను కార్యనిర్వాహక వర్గములోకల్ల అధ్యక్ష, కార్యదర్శుల ఖాళీలను పూర్తిచేసు కొనుటకు కార్యవర్గానికే సర్వాధికారాలు యిచ్చేసింది.

కృష్ణా, గోదావరి జిల్లాలలోని క్రొత్తమాగాణి రైతులకు 25 సంవత్సరములకు ఇవ్వబడియున్న బీద రైతులకు నష్టపరిహారము రద్దుచేయుమని, మరికొన్ని సౌకర్యములు వెంటనే కల్పించుమని, వ్యవసాయ కూలీలకు, ధాన్యాలకు కనీసపు ధరలు నిర్ణయించుట, మడిసరకులకు యుద్ధసమయంలో సహజంగా వచ్చేధరలను రాబట్టు సౌకర్యములను కల్పించవలసినదని, తుంగభద్రా ప్రాజెక్టు వగైరా ప్రాజెక్టులను అమలు జరుపుట, జమీందారీ బిల్లును ప్రవేశపెట్టవలెను మొదలుగాగల రైతుకోర్కెలను తిరిగి ప్రకటించింది.

రైతుసభ్యుల చేర్పించుటకు తే 30 దీ నవంబరు ఆఖరు తేదీగా ప్రకటించింది.


ఈ సమావేశానికి ఎక్కువమంది రాయలసీమ రైతునాయకులు, శ్రీ కందుల ఓబులరెడ్డి, చేగిరెడ్డి బాలిరెడ్డి, రంగారెడ్డి, రామిరెడ్డి, బాలరంగారెడ్డి, వగైరాలు వచ్చారు. విశాఖపట్టణ జిల్లానాయకులు ముఖ్య సూర్యనారాయణరెడ్డి, నరసింహమూర్తి, జిల్లాకాంగ్రెసు ప్రెసిడెంటు అప్పలనాయుడుగార్లు వచ్చారు.

సమావేశంలో సుమారు 4 తీర్మానాలు ప్యాసయినాయి. ఒక్కటితప్ప అన్నీ ఏకగ్రీవంగానే ఆమోదింపబడ్డాయి.

ఆహ్వానసంఘ ఏర్పాట్లు శ్రీ గొగినేని లక్ష్మీనారాయణ (ఎం. ఏ. బి. యల్.) సన్నపనేని వెంకటసుబ్బయ్య (రాష్ట్రసంఘ ఆఫీసు కార్యదర్శి) యితర ప్రముఖుల సహాయంవల్ల జయప్రదంగా చేయబడ్డాయి. రామానీడు విద్యాలయం అక్షరకరంగా అలంకరింపబడింది.


శ్రీ అర్బుతరావు ఉత్తేజకర ఉపన్యాసంతో సమావేశం 28 రాత్రి 9 ఘంటలకు పూర్తి అయింది.

ప్రత్యేకవిలేఖరి.

నర్సూస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ.,
సేలం.
దక్షిణ ఇండియా అంతటను బ్రాంచీలు కలవు.
TC-N 1

నల్లత్రాచు



కాటువేసి విషము క్రక్కినా
యింక ఆ విషానికి విరుగుడులేదు.

నల్లత్రాచువంటిదే - మానవునకు నిరుత్సాహము కలిగించు నిరసము. త్రాచు విషమునకు తిరుగులేకున్న లేకపోవచ్చు. కాని మానవుని నిరసమునకు — నిస్సత్తువకు అద్భుతశక్తి విరుగుడువున్నది. అది 'అమృత' సేవనము.

మానవుని ఆవరించు నిస్సత్తువను పారద్రోలి,
ఉత్సాహము జీవితోత్సాహము నిచ్చునది
"అమృత"

కేసరికుటీరం, మద్రాసు. - ఏజెంట్లు శీతారాం జనరల్ స్టోర్స్...

# మన డైరెక్టర్లు

(7-వ పేజీ కొనసాగింపు)

—

ఎడిటింగు:—

ఈమాటకు స్పెల్లింగురాని డైరెక్టర్లున్నారు. మంచి ఫిలిములను తయారు చేయటం మొదలైన వాటికి మెరుగుపెట్టడం ఎడిటరు చేస్తుంది. వేరు వేరుగా తీయబడిన పార్టులన్నిటిని అర్థక్రమప్రకారం చేర్చి కథకు రూపమివ్వడమే యీపని. ఇందులో సమర్థతచేత ఏసుగద్యో ఘట్టాలలో కర్తరి ప్రయోగించి కొన్ని సంభాషణలు సాగించి మెరుగెక్కించవచ్చు. చేతగాకపోతే మంచిమంచి పార్టులు తీయబడి యుండినా వాటికేమీ తేజస్సు కలిగే కథసద్దంగా తిప్పొచ్చు దాను యీపని డైరెక్టరుకే తెలియకపోతే, షూటింగంతా ముగిసే లోగానే వీరావలేవొచ్చునప్పుడల్లా ఎడిటు చేసి, షూటింగు ముగిసిన ఏదైనా ఫిలిము తెరమీదకి తేవొచ్చు. లేకపోతే ప్రొడ్యూసర్లను హాయిగా షూటింగైన తర్వాత అంచేసి కెల్లు ఫిలిమును పెనుకట్టాలని చూస్తున్నారుగా. ఇదంతా తెలిసి ఏదో గాకపోతే మరేమిటి? స్టూడియోలలో ఎడిటర్లని వుండే వాళ్ళు సాధారణంగా షూటింగ్ చూసేందుకు పిలవరు. అందుచేత ఎన్ని నోట్సులు వ్రాసి పెట్టినా ఒక్కొక్క పాటను కోడించేటప్పుడు వారు కొంచెం తడుముకోవాల్సివుంటుంది! ఎంత జాగ్రత్తగా వుండిన ఒక్కొక్కప్పుడు చేసేటప్పుడు "అక్షర కంటిన్యూయిటీ" తప్పుతుంది. అలాంటప్పుడు వాటిని కనబడకుండా చేసేటందుకైన "యిన్సర్ట్సు" (వారి కిపాటు ఆసీనుడై సంవిధానికి సంబంధించేదిగానే చూచి) అలాటి తొప్పించడం కద్దు. యీలాంటివాటికి డైరెక్టరే సమర్థుడౌతాడు గాని ఎడిటరుకు బోధపడదు. బాగా ఎడిటింగ్ చేయగల డైరెక్టరే చక్కని సినేరియోను కూడా వ్రాయగలుగుతాడు. ఒక్కొక్కప్పుడు సంపెర్యాను సారంగా ముందు పాటు యొక్క అక్షరాలు గైడు బొమ్మ ప్రక్కను పనుకటిపాటులో పదైలాగును చొప్పించేటట్లుగా చేస్తుంటే ఒక క్రొత్తశోభ ఏర్పడుతుంటుంది. ఈలా ఏ పాట్లలో చెయ్యొచ్చు, ఎందుకు చెయ్యాలి? అనే విషయాలు కల్పనాశక్తి లేకుంటే, ఈశక్తి డైరెక్టరుకు ముఖ్యం. ఎడిటరుకు తెలీక పోయినా డైరెక్టరే ఎడిట్ చేస్తే సరిపోతుంది. ఒకమాటు ఒకేపాటులో కొన్ని డైలాగులు తీస్తే చాలా బాగుంటుంది. అయితే యీలాంటి పాటుకు (సాధుగ సెట్టింగులు కమక) సక్రమ ఆంగిల్ చిక్కి పోతుందనుకోండి. అప్పుడు ఎడిటింగులో సమర్థుడైన డైరెక్టరు ఆ డైలాగులను విభజించి తేర్పరుగా పాట్లుతీసి ఎడిటింగులో నేర్పుతో మొదటనుకొన్న ఎఫెక్టునిస్తాడు. ఉదాహరణం. అరద చింతామణిలో చింతామణి పల్లినట్లు శ్రీహరి వెంటనంటి అపిల్లను నిర్బంధిస్తూవుంటే, అదిచే గుడను చకకట్లు చేరి మంచంమీద పడి ఏడ్చేపాటు. ఇందులో డైరెక్టరే నాలుగైదు పాట్లలో తీసుకుంటాడు. అయితే మనం తెరమీద చూస్తుంటే ఒకేపాటులాగుంటుంది.

మరొకమాటతో యీ విషయము ముగిస్తా. ఎడిటింగు రాని డైరెక్టరుంటే మిగిల కోపాలతో పాటు రష్ ప్రింట్లక్రింద చాలాఫిలిం పాడైపోతుండటం చూచాము.

## కల్పనాశక్తి:

ఈశక్తి కవులకు, చిత్రకారులకు మెండైనవారికంటె వుండాలన్న డైరెక్టరుకంతా వుండాలి. ఇంకా నూతనం డాలె. సినిమాఒకసృష్టి కర్త గా క్రొత్త క్రొత్త సంగతులను సృష్టించాలి. అది ప్రకృతికి విరోధంగావుండరాదు. ఇందులో బహులమనోభావాలు ఏ ఏ సందర్భాల్లో ఏలావుంటాయని ఊహించాలి. ఈ పూహ ప్రకృతియొక్క ఫోటోలాగుండాలి. ఒక్కొక్క సీనులోను ఆయాసందర్భాలకు తగినవాతావరణాలు ఏర్పరచాలి. అప్పుడే ఫిలింఅనేది మరచి ప్రేక్షకులు కథలో లీనమై పోయి ఆనంద పరవశులౌతారు. ఈకల్పనాశక్తి లేని డైరెక్టరు కోర్టులోని కాపీయిస్టుకు సమానం.

## సంగీతం:—

మ్యూజిక్ డైరెక్టరు గారేర్పరచిన పాటలు, పద్యాలు, వాటి రాగాలు, తాళాలు, ఆయా సందర్భాల కనుగుణ్యమై రసమును పోషించగలవా లేవా? ఆ సంగతులను తెలుసుకునే తెలివైనా ఇతనికుండాలి.

## భాషాజ్ఞానం:—

భాష తెలియని డైరెక్టరు గ్రుడ్డివానికి సమానం. పుట్టంధునికి యీవస్తువిలా వుంటుంది, అవస్తువలా వుంటుంది అని మనమెంత వర్ణించి చెప్పినా బోధపడుతుందా? ఈఇదీ అదేమాదిరి.

## సినేరియో వ్రాయుట:—


ఈపదాన్ని సృష్టించిన హాలీవుడ్లో దీనికుండే రూపానికన్ని మనదేశంలో ఇతివాండన రూపానికన్ని సంబంధమేలేదు. ఇక్కడ ఇది అంధప్రాయమైన ఒక మొండెమైంది. ఇది సంపూర్ణముగా వ్రాయటంటే ఒకఫిలిమును గయారు చేయుటలో ఎందరు తోడ్పడుతారో, అందరు వారివారి పనులను కథలోని అన్ని డైలాగులు పాటలు బ్యాక్‌గ్రౌండు మ్యూజిక్కు, దుస్తులు, సెట్టింగులు మొదలగు అన్నిటి గురించి విపులముగా వ్రాయడం. యీలా రాస్తే యిది ఏ భాగవతమంత గ్రంథమో అవుతుంది. యీలా వ్రాయాలంటే అన్ని విషయాలు తెలుసుకున్న వారికేగా సాధ్యం? మరి మన డైరెక్టర్లకో?...

## నిర్వహణాశక్తి, ఓర్పు, వగైరా:—

ఈ గుణాలు లేకుంటే డైరెక్టరు ఎవ్వరు లెక్క చెయ్యనే చెయ్యరు. లెక్క చెయ్యని వారిచేత పనులు చేయించజాలరు. ఓపిక, ఓర్పు, లేకుంటే నటులకు గాని మరొకరికి గాని తెలియని విషయాలు తెలిసేంతవరకు చెప్ప జాలరు. విసుగుపుట్టి కోపమొస్తే రసాభాసమౌతుంది. అందువల్ల విను పరిస్థితులేర్పడి పాపం కారుని డబ్బుసంలోటు కూడరావచ్చు. తీతగాని భావము డైరెక్టరుకుండరాదు. తనస్వంతపనిగా చూచుకోవాలి. అప్పుడే అందరికి మంచివాడౌతాడు. ఇట్లు నటులయొక్క ఆటు పెట్టుబడిదార్లయొక్క కష్టసుఖాలను గమనించి న్యాయ మార్గంలో ప్రవర్తిస్తుండాలి. లేకుంటే "గోలుగాతో", లేక "మద్దెలగాతో" ప్రాప్తిస్తుంది. ఇంతటికీ పని చక్కగా తెలిసి, ఓర్పు, ఔదార్యం, సహనం నటుల విషయంలో సమభావం కలవాడే డైరెక్టర్లలో పేరుపొందగలుగును. లేకుంటే మంచిమంచి కథలు, మంచి మంచి నటులు మన్నానితో మన యీ పరిశ్రమ అధోగతికి రాగలదు.

పనితెలిసిన డైరెక్టర్లు నేను రాసినదంతా ఒప్పుకోకపోరు. తెలియని వాగన్నలకు కోపం రాక మానదులెండి. ఉన్నమాటంటే వుంటూ రచ్చరాదుగా!

(21-4-39 జమీన్ రైతు)



ఫేమస్ ఫిలిమ్స్‌వారి '[illegible]'లో హనుమంతరావు- భానుమతి.

## వెంకటగిరి గుడ్డిదర్బార్ లో

—

6 మాసాలనాడు వసూలైన రు. 1200 యింకా యిర్సాలు రాలేదేమిటి?

క్రిందటిగోడలో 6 మాసాలనాడు వసూలైయిన రు. 1200 లు ఇంకా యిర్సాలు కాలేదంటే యీ ఓటుదారు, తాశీల్దారు, పేష్కారు, ఏం చేస్తున్నారు ప్రభూ!

★

ఈప్రాంతంలో 1345-46 ఫసలీలు లేమికొత్త బాపతులు వినబోమన్న ఎంతెంత బందయిన్నారో కొంచెం లెక్క తేల్చడం మంచిది. పేర్లో చేసినా ఎంచిచేయమన్నాను కాబట్టి కాదుడు.

★

రామన్నామయ్యగారా! ఈ నిబాత్యాలు తమ గంగిరెడ్డే కలిగితో చెప్పుతుంటారా?

—ఒకరు.

50 సంవత్సరాలుగా ప్రఖ్యాతి గాంచిన

మదనమంజరి మాత్రలు

ధాతుపుష్టికి మలబద్ధకము, స్వప్నస్ఖలనము, మీకేటి ఉనర్థ్యతమైన గుణములు ఇచ్చును. ఇవి నరముల, వీర్యమును, ఆత్మకు బలము కలిగించును, క్రొత్త ఉత్సాహం కలిగించును. వెల డబ్బీ రు 1

రమణ విలాసిని

కామశక్తిని వృద్ధిచేసి, స్త్రీల బలహీనమును బలిసి పిల్లలకును సంభోగములో తృప్తి కొంపినును. వెల డబ్బీ రు॥ 1.

మదనమంజరి ఫార్మసీ,

(7) 184 చైనా బజారురోడ్డు, మదరాసు.

నెల్లూరు: ఆర్యన్ ఫార్మసీ, ట్రంకురోడ్డు.

బిల్డింగు, ఇర్రిగేషన్ పనులకు

అమూల్య సలహాలు

ఇ. రామానుజులుశెట్టిగారు పి. డ. బ్ల్యు. డిపార్టుమెంటులో ఓవర్‌సీయరుగా 4 జిల్లాలలో 36 సం॥లు పనిచేసి బిల్డింగు ఇర్రిగేషన్ లలో విశేష అనుభవము, నిపుణత కూడా కలిగియుండి ప్రస్తుతం కోర్టు కమీషనరుగా వున్నారు. ఇండ్లప్లానులు, ఎస్టిమేట్లు, ఎస్టేట్ సర్వే గొప్ప కట్టడములకు నూతన వివరము, ఇర్రిగేషన్ పనులు, సిమెంటు కాంక్రీటు పనులు చక్కగా చేయగలరు. ఈపనులు చేయించువారు వీరి సలహాలను, సహాకారమును పొందినట్లయితే మోసము అనవసర వ్యయము, నష్టము, కాలయాపనము మొదలగునవి లేకుండా నమ్మకంగా పనులు జరిపించుకొని లాభపడవచ్చును.

అడ్రసు:

ఇ. రామానుజులుశెట్టి, ఎ. ఎం. ఐ. ఇ. టి. రిటైర్డు పి. డబ్ల్యు. డి. ఓవర్సీయరు, స్టోనుహౌసుపేట, నెల్లూరు.

ఉచితము.

మీరు గనోరియా (సెగ లేక పచ్చ కాక) అను వ్యాధి నుండి బాధపడుచున్నచో మావద్ద వ్రాయబడిన:

"సెగరోగము"

అను పుస్తకమును చదువుడు. మీరు కార్డు వ్రాసిన తిరుగుటపాలో సుందరమగు పుస్తకము ఉచితముగా పంపెదము.

గనోరియా లేబరేటరీ,

నెల్లూరు.

కుష్టు బొల్లి: వగైరా

కుష్టు, బొల్లి, తేమకుష్టులు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స: కేటలాగు ఉచితం. వి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) ప్రొప్రయిటరు. ఇ. వి. రెడ్డి, గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

WELCOME BEEDIES

500 500

K. M. DEVARAJULU GRAMANI

BEEDI FACTORY, NELLORE

ఒకసారి "వెల్‌కమ్" బీడి త్రాగిచూచిన దానినువాసన, శ్రేష్ఠత మీకు తెలియగలదు—

## నాగినేని వెంకయ్యగారికి శిక్ష

6 నెలలు, రు 600 లు.



వీరు శ్రీ 25-7-40 న యిండియా డిఫెన్సు చట్టముక్రింద కొరవడిలో అరెస్టు చేయబడిరి. వీరు చిన్నతనమునుంచి జాతీయ ఉద్యమములందు పాల్గొనుచుండిరి. గుంటూరు జిల్లాబోర్డు సభ్యులుగా పోటీలేకుండా ఎన్నుకొనబడిరి. తెలుగు భాషలో జిల్లాబోర్డు వ్యవహరించవలెననియు, జిల్లా బోర్డు ఉద్యోగులు ఖాదీకట్టవలెననియు, యుద్యోగ నియామకములో రాజకీయముగా జైలుకు వెళ్లినవారికి ప్రాధాన్యమివ్వవలెననియు, జిల్లాబోర్డు అన్ని సంస్థలమీద జాతీయజండా నెలకొల్పవలెననియు తీర్మానములు ప్రవేశపెట్ట ప్యాసు అయెను. జిల్లాబోర్డులోను హెల్తు స్టాండింగ్ కమిటీలోను సభ్యులుగా నుండియు అమిత ఓపికతో ప్రతి సమస్యలోను శ్రద్ధాభక్తులతో పనిచేయుటయే గాక వివిధాజక వర్గములోను ఇతరత్రా అనేక పనులు జిల్లాబోర్డు ద్వారా సాధించిరి.

ఆంధ్రదేశ గ్రంధాలయ సంఘ కార్యనిర్వాహకవర్గ మెంబరుగాయుండి ఆ సంఘమునకు రు. 100-1-0 లు విరాళము ఇచ్చుటయే గాక సదరు సంఘ కార్యక్రమంలోను శ్రద్ధాభక్తులతో పని చేయుచున్నారు.

ఆంధ్రరాష్ట్ర జమీన్ రైతు కార్యనిర్వాహక మెంబరుగాను, నెల్లూరుజిల్లా జమీన్ రైతుసంఘ సహాయ కార్యదర్శిగాను, పెళ్లూరు తాలూకా జమీన్ రైతుసంఘ ప్రెసిడెంటుగానుయుండిరి. పెళ్లూరుతాలూకా జమీన్ రైతు ఆందోళనను శ్రీ ప్రకాశం కమిటీ ఎదుట సాక్ష్యము సమకూర్చుట అసలు ప్రయాసపడి ఆంధ్ర రాష్ట్ర జమీన్ రైతుసంఘ ప్రెసిడెంటు మందేశ్వరశర్మగారిచేత విచారణలో కుడిభుజముగా తోడ్పడినాడని ప్రశంసలందిరి.

కాంగ్రెసు ఉద్యమంలో వారుచేసిన అపారకృషి యీప్రాంతీయులకు తెలుసిన్నదే. ప్రస్తుతం ఒంగోలు తాలూకాలో సత్యాగ్రహపెద్ది మూడు సంతకము పెట్టినవారు. ఒంగోలు తాలూకా జమీన్ రైతు గవర్నమెంటు గ్రామాలలో దాదాపు నూరుగ్రామాలకుపైగా కాంగ్రెసు ఉద్యమ ప్రచారమునకు మీటింగులు పెట్టి బోధించిరి. అన్ని ప్రజాహితోద్యమములకు వీరి ఘనసహాయం గణింపదగినది. వీరి అమూల్య కృషికి ఫలితంగా 29-8-40 తేది 6 నెలలు శిక్ష, రు 600 లు జరిమానా విధించబడెను.

---

## నెల్లూరు యానాది హాస్టలు

ఆగష్టు వసూళ్లు:

| | |
|---|---|
| ఎ. వి. తిక్కయ్యగారు | 20-2-0 |
| కేతాల దశరథరామిరెడ్డిగారు | 5-0-0 |
| ఇ. మార్కు దొరసాని (జిల్లాజడ్జిభార్య) | 10-0-0 |
| పోలవరపు గోవిందరావుగారు | 1-0-0 |
| విన్నా రాజగోపాలరావుగారు | 1 తూముధాన్యం |

### హాస్టలును దర్శించినవారి అభిప్రాయాలు

శ్రీ బెజవాడ గోపాలు రెడ్డిగారు-

హాస్టలు మంచి తావులో నిర్మించబడినది. హరిజనుల కన్న యానాదులు చాల వెనుకబడియున్నారు వారికష్టములు అనేకములు. వీరికొరకు చేయబడుచున్న అనుకూలములలో హాస్టలుస్థాపన ప్రశంసనీయమైనకార్యము. (30-7-40)

శ్రీ విన్నా రాజగోపాలరావుగారు-

ఈసంస్థను పోషించవలసిన బాధ్యత నెల్లూరు జిల్లా వారలపైనున్నది. యానాదుల నుద్ధరించు సంస్థ ఇన్నాళ్లకు ఏర్పడినందుకు చాల సంతోషము (27-7-40)

పి. వరదరాజులునాయుడు, మద్రాసు-

ఇదిచాల ఉపయోగకరమైన సంస్థ. ప్రభుత్వము ప్రజలు దీనికి పూర్తిగా తోడ్పడవలెను.

కాప్టెన్ నింబ్ కర్-

ప్రశస్తమైనది. సార్థకమైన ఉత్సాహము దేశాన్ని పెరుగుదచ్చే కార్యము. (1-8-40)

జిల్లా జడ్జి ఈ. మార్కుగారి-

ధర్మపత్ని:

నేను, తిరకొరసాని ఈసంస్థను చూచినాము. చాలా సంతోషమైనది ఆదివరకు నాకు యానాదుల విషయమై తెలియని అనేక సంగతులు ఇచ్చట కనుగొంటిని. ఇక్కడ బాలురకు పెట్టె భోజనము చాల ప్రశస్తముగానున్నది. పిల్లలు ఆరోగ్యముగాను, హాయిగాను ఉన్నారు. చుట్టు ప్రక్కల ఉండే యానాదిపాకెము వందలి ఇండ్లు చిన్నవైనను చాల శుభ్రముగా నున్నవి. శ్రీ వెన్నెలగంటి రాఘవయ్యగారు చేయుచున్న కృషి ప్రశంసనీయము. సర్వేశ్వరుడు ఈ సంస్థను చక్కగా పోషించుగాక.

మ. హనుమంతరావు.

22—8—40.

---

## సైదాపురం వార్తలు.

### పోస్టు.

ఉత్తరాలు లేటు పోస్టు ఆఫీసులో వేయడానికి కారణమేం? వచ్చిన ఉత్తరాలు సక్రమంగా చేరకుండడానికి కారణంఏమి?

మొత్తంమీద కష్టంగా వేఉంది వీరిచర్య.

### దేవాలయంలో.

లింగానికి పసువుల కట్టివేస్తాడు పూజారి. దేవస్థానానికి పోవడానికి అడ్డంగా ఎపారా చేశాడు. అధికారులు చెప్పినా తీసివేయలేదు.

ఏం చేయమంటారు?


—ఎం. వి.

---

### చిట్రగుంట.

సాక్ష్యం చెప్పకపోతే మంగళగిరి గుడికి రాళ్ళలో వేసి రాస్తానని, ఇంకా - ఇంకా - బెదిరించాడట ఎవరండీ యీపునుపుడు. —ఒ.వి.

---






## డోంగ్రేగారి

బాలామృతము

బలహీనమైన బిడ్డలకు

పుష్టియున్ను బలమున్ను

ఆరోగ్యము నిచ్చును.



సుప్రసిద్ధములగు మా 250 రకముల మందులను,
మా క్రొత్త ఔషధములను, మా గ్రంథమును
లను, " నష్ట " యుక్తి మా మాసపత్రికయు
ప్రతిగ్రామమునందలియు, మా సాక్షులందు
కోరుడు—
పత్తి. శ్రీ కృష్ణమూర్తి (శ్రీ)
రాజమండ్రి

## పుస్తకాలేగాదు షాపుసామానులు గూడ

మావద్ద అన్నిరకముల స్కూలుపుస్తకములేగాక షాపు సామానులు

బట్టన్సు, బ్లేడ్సు, బెల్టులు, సంచులు, సబ్బులు, క్లిప్పులు, పోకెట్ పెన్నులు, పౌళీలు, మనీపర్సులు, ఫైల్సు, హోల్డాల్సు బేటరిలైట్సు, రిబ్బన్సు, గోవులులు, అట్టలు, అన్నిరకముల ఆటవస్తువులు, అందమగు బొమ్మలు, కంటిఅద్దములు, అద్దములు; యివి, యివి యననేల షాపు సామానులన్నియు మావద్ద సరసమైన వెలలకు దొరకును. అన్నిరకములు టోకుధరలకే విక్రయించబడును. ఒకమారు మావద్ద కొన్న మా నమ్మకము మీకు తెలియును.

కృష్ణా అండ్ కో.,
బజారు, నెల్లూరు.

జి. సుబ్బారావు,
ప్రొప్రైటరు.

## చెన్నపట్నం ప్రెస్‌పనివార్ల సంఘం.

గిరిగారి ఉపన్యాసం.

చెన్నపట్నం జార్జిటవున్ సౌందర్యమహాలులో సెప్టెంబరు 8తేదీన చెన్నపట్నం ప్రెస్ పనివార్లసంఘపు తృతీయ వార్షికోత్సవం జరిగింది. కార్మికపత్రికాస్థాపకులు శ్రీ కె. వెంకటస్వామి నాయుడుగారు ఏగుర వేసినారు. యం. భక్తవత్సలంగారు సభను ప్రారంభించినారు.

మాజీమంత్రి శ్రీ వి. వి. గిరిగారు సభ కధ్యక్షత వహించినారు. వారి ఉపన్యాస సారాంశాన్ని దిగువను వివరిస్తున్నాము.

కాంగ్రెసుసంస్థ కార్మికులకోసం కృషిచేస్తున్నది. అదిగ్య వాదంలో మనకు విభిన్నాభి ప్రాయాలుండవచ్చునుగాక! మనమందరం కలిసి కాంగ్రెసును మనసంస్థగా చేసికోవాలె. ఈకేశంలోకి సామ్యవాదం త్వరిలోనే రాబోతున్నది.

ఈసంఘాన్ని అభివృద్ధిపరచిన శ్రీ రెయి. యస్. కె. అయ్యంగారు యిప్పుడిక్కడ లేకపోవడం శోచనీయం. ఇండియా రక్షణచట్టానికి అనేకమంది దేశభక్తులవలె ఆయన గురియైనాడు.

కార్మికులు భీతి చెందకూడదు. కలయికలో, కట్టుదిట్టంలో కార్మికుల శక్తిఅంతా వున్నది. అధికారంలో కాంగ్రెసు వుండినప్పుడు కార్మిక శ్రేయస్సుకొరకై ఒకచట్టాన్ని చేయదలెనని సంకల్పించి యజమానుల, పనివాళ్ల ప్రతినిధులతో సంప్రతింపులు జరుపబడినవి కాని ఇంతలోనే రాజకీయమగు కారణములవల్ల కాంగ్రెసు బయటికి రావలసివచ్చింది. కాంగ్రెసు ఏం కోరుతున్నది? ఇంగ్లండులో ఇంగ్లీషువారికి, అమెరికావారికి వుండే స్వాతంత్ర్యం ఇండియాలో ఇండియా దేశస్థులకువుండాలె అంటున్నది?

రాజకీయమైన స్వాతంత్ర్యంలేకపోతే, కార్మికుల ఆర్థిక స్వాతంత్ర్యానికి రక్షణలేదు. కనుక కాంగ్రెసు సల్పే రాజకీయ పోరాటం కార్మికుల ఆర్థిక సమస్యకు సంబంధించిన విషయమనే సంగతి మరువకూడదు.

### తీర్మానాలు

అనేకమంది జాతీయ సేవకులను ఇండియా రక్షణ చట్టంక్రింద అరెస్టు గావించుటలోని ప్రభుత్వపు విపరీత వైఖరిని ఖండించడమైనది.

కార్మికసంఘ ప్రతినిధులు, జాతీయ ప్రజానాయకులు గలసిన కేంద్ర ఇండియా ప్రభుత్వం ఏర్పడవలసినదిగా తీర్మానించడమైనది.

కార్మికుల జీతపు ఖర్చుల ఎక్కువతక్కువలను పరిశోధించుటకు రాష్ట్రీ కార్మిక కాంగ్రెసు తిరిగి ఒక కమిటీని ఏర్పాటు చేయవలెను.

లాకట్లు వడ్డీవ్యాపారాన్ని కంట్రోలు చేయుటకై మద్రాసు గవర్నమెంటువారు తెచ్చే బిల్లును, అవసరమైన కొలది మార్పులతోటి, వెంటనే చట్టంగా చేయవలెను.

### ఎన్నికలు

రాబోవు సంవత్సరానికి కార్య నిర్వాహక సభ్యులను ఎన్నుకున్న తర్వాత సమావేశము ముగిసినది.

---

## కలకత్తాలో ప్రెస్‌వాళ్లసమ్మె

గతవారం రోజులుగా సమ్మె జరుగుతున్నది. ఇప్పటికి 62 మంది ప్రెస్‌పనివార్లసంఘ సేవకులు నిర్బంధింపబడియున్నారు.

## ఇది నిజంకాదు.

గాంధీజీ హెచ్చరిక.

"హరిజన్" పత్రికలో సెప్టెంబరు 1 తేదిన వ్యాఖ్యానిస్తూ చెన్నరాజధాని యుద్ధకమిటీ కరపత్రాలను గురించి గాంధీజీ ఇట్లు వ్రాసినారు:

ఇంగ్లండుయొక్క యుద్ధాశయములను గురించి చెప్పుతూ, ఏడు గొప్ప ఆదర్శములు ఈ కరపత్రములలో వర్ణింపబడియున్నవి. అందులో రెండవ ఆదర్శం యిట్లావున్నది. ఇంగ్లండు ఏ ఆదర్శాల కోసం పోట్లాడుతున్నదో, అవి భారతీయాదర్శాలు. మన "సత్యము" ఆంతరంగిక, అంతర్జాతీయ పాలసీలు, సాంప్రదాయాలు బుద్ధదేవుడు, గాంధీ మహాత్ముని ఉపదేశానుసారం కేవలం శాంతియుతమైనవి. అంతేగాక అశోకచక్రవర్తి యొక్క ఆదేశానుసారం అంతర్జాతీయ సంబంధములందు శాంతియుత పద్ధతులను ఇంగ్లండు అవలంబిస్తున్నది, కనక మన జాతీయ సాంప్రదాయాలను ఉద్ధరించుటకై ఇంగ్లండుకు మనమిప్పుడు తోడ్పడవలసియున్నది.

ఈరెండవ క్లాజును కరపత్రంలోనుండి తీసివేయుమని నేను సలహా యిస్తున్నాను. బ్రిటిషు ప్రజలకు నేనొసంగిన హితవు అందరికి తెలిసియే యున్నది. బుద్ధదేవుడు బ్రతికివుంటే ఈ యుద్ధాన్ని జరుగనివ్వడు. ఇంగ్లీషు పద్ధతులను శాంతిపద్ధతులనడం నిజంకాదు. అశోకు డొక్కడే యుద్ధపద్ధతి మానివేసి శాంతిమార్గాన్ని అవలంభించినాడు.

నాసలహా స్వీకరించనందుకుగాని, అశోకుని పద్ధతి అవలంభించ నందుకుగాని బ్రిటిషువారిని నేను నిందించడంలేదు. ఎప్పుడంటే అప్పుడు ఎవరంటేవారు అవలంభించగల పద్ధతులుగావవి. అయితే వాళ్లు చేయని పనుల చేసినారని చెప్పడం భావ్యంకాదు.

ఈ కరపత్రాలు బ్రిటిషు ప్రజలు చదువుకుంటే 'ఉద్దుబాలూ మాకెటువంటి మంత్రులు' అంటారేమో.

---

## మార్కాపురం రైతు సేవకుల మీటింగు

వైసమావేశం శెప్టంబరు 15 తేది సా 3 గం॥లకు యెర్రగొండుపాలెంలో జరుగును. వాలిరెడ్డి, ఓబులురెడ్డిగార్లుగూడా వస్తారు.

తాలూకా సంఘాన్ని ఏర్పరచుట, మహాసభ ఏర్పాట్లు, ప్రాథమిక సభ్యత్వము, ఇతర విషయాలు నాటి కార్యక్రమం.

అందరు దయచేయండి.

నంద్యాల } 29-8-40 }
గో. రామిరెడ్డి,
జ. రై. సం. అధ్యక్షుడు.

---

## కావలి

కెపాసిటి ఒకమ్మ పీవర్ లోడ్ ఉండనీ దినానికి 3 మార్లు ఉత్తరువుంటే నాలుగుమార్లు పోతున్నదంటారే నిజమేనా?

బస్సుస్టాండువద్ద నిల్చుకుండా కాఫీహోటళ్ల వద్దనిల్పడం సబబేనా?

కావలి గంధర్వ టాకీసువద్ద ప్రతిరోజు తగువులు రచ్చలు జరుగు చున్నవే ఎందువల్ల?

—ఒకడు.

---


సకలుపుంసలను చూచి మోసపోకుడు.

**40 సంవత్సరములుగా ప్రఖ్యాతి జెందిన దివ్యామృతము**





# అ మృ తాం జ న ము




## తామర మందు

సకలవిధములైన చర్మ వ్యాధులను రెండేపూతలతో నిర్మూలము చేయును




"శాంతాచికిత్సాశ్రమము" — డాక్టర్ సి.ఎ. కె. చార్య.

## పల్సు స్పెషలిస్టు (నాడీ నిపుణులు)

హెడ్డాఫీసు: ఒంగోలు :: బ్రాంచి: నెల్లూరు.

నెల్లూరులో గురువారం మొదలు ఆదివారం వరకు ఉందురు.

కన్సల్టింగు ఫీజు రూ. 1—0—0
టవునులో యింటికివచ్చి పరీ
క్షించి సలహాయిచ్చుటకు రూ. 2—0—0
పరీక్షాసమయములు!
ఉదయం 7 గంటలు మొదలు 9.30 వరకు
సాయంత్రం 3 ,, ,, 5 వరకు



తక్కిన్నరోజులలో ఒంగోలు లోనుందురు.

సర్వవిధ రోగములను, రోగులు కోరిన ఆహారములతో

శ్రీమాన్ చింతపాటి ఆచార్యులగారి "శాంతాచికిత్స"

ఈ నవీన చికిత్స. దేశకాలస్థితులను, బలా, బలములను గమనించి చేయుదురు.

# ఆన్టి - ఫాసిస్టు డే

## మా వ్యాఖ్య

ఇన్లైండులు ఓకటిన తారీఖున శోకమంతటా ఫాసిజమును ఖండిస్తూ సభలు జరిగినవి. ఈసభలు యం. యన్. రాయిగారి పక్షంవారిచే ఏర్పాటు చేయబడినవి.

ఫాసిజము చెడ్డదే. వానికెక్కువ కష్టము, కానిమనకు దానికంటె దగ్గరసమస్య సామ్రాజ్యతత్వం.

యూరపు ఖండంలో ప్రజాసామాన్యం ఫాసిజమును ఖండిస్తూ ప్రదర్శనాలుచేస్తే దానికి చాలా ప్రాముఖ్యత వుంటుంది. అటువంటి ప్రదర్శనముల ఫలితంవల్లనే ఫ్రెంచికార్మిక ప్రజానీకం పాపులర్‌ఫ్రంటు ప్రభుత్వాన్ని నెలకొల్పి తాత్కాలికంగానైనా ఫాసిస్టువాదిని అప్పట్లో అరికట్ట గలిగింది.

ఇప్పుడు బ్రిటిషుప్రభుత్వం ఫాసిస్టు ప్రభుత్వాలను నిరోధిస్తున్నపుడు, ఈవరకే జర్మనీ క్రిందికివచ్చిన దేశాలప్రజలు బహిరంగంగా లేకపోతే రహస్యంగా ఫాసిజమును నిరోధిస్తే దానికి అమెరికా, బ్రిటను పత్రికలు ప్రచారణ యిస్తే అందులో వుంటుంది అందం చందం.

సామ్రాజ్యతత్వం ఫాసిజము ఒండొరుల నెదిరిస్తున్నపుడు, సామ్రాజ్యతత్వం మనలను పీడిస్తున్నది గనక ఫాసిజమును సమర్థించబోవడం పనికిమాలినపని. ఎందుకంటే 'అచ్చన బుచ్చన గోవతి అచ్చన్నే కొంత మేలు అనియెట్లన్న? అచ్చన మెల్లగ దెంచును, బుచ్చన తెగదీసి త్రాడు పుటుక్కున ద్రెంచును!' శత్రువుకు శత్రువు మనకు మిత్రుడు అనే సిద్ధాంతంమీదమనం వ్యవహరించకూడదు. ఒకప్పుడు ఆపద్ధతి లాభం కావచ్చు. ముఖ్యంగా కుటిలరాజనీతికి అదిఒక ప్రధానసూత్రం. రాజనీతి స్వతంత్రదేశానికిగాని, బానిసభారతదేశానికెక్కడిదిఇక? ఆవిధానం మనకెంతమాత్రం ప్రయోజనకారిగాదు. వేరొక ప్రదేశమున ఫాసిస్టుతత్వాన్ని గూర్చి వివరముల నిచ్చియున్నాము.

అయినప్పటికి మనం గమనించవలసిన విషయమేమంటే ఐర్లండుకంటె ఇండియాకు ఎక్కువ ప్రమాదకరమా ఫాసిస్టువాది? కాని ఐర్లండు వైఖరిని పరికించండి. సంరక్షణ సంసిద్ధతలో డీవలరా వున్నాడు. నాజీదండయాత్రను ఎదుర్కొనగల్గిన శక్తిని గల్గియున్నాడు. కాని బ్రిటనుతో హృదయపూర్వక సహకారం గావాలంటే, ఐరిషు జాతీయైక్యతకు అల్స్టరును ఐరిషు పార్లమెంటు అధికారంక్రిందను చేర్చటందుకు బ్రిటిషుప్రభుత్వం అంగీకరించవలెనంటున్నాడు.

ఈదేశంలో మన కాంగ్రెసు ఏమంటున్నది ఫాసిజం మాకొద్దు. (హిట్లరు రాక్షసుడనికూడ శ్రీ రాజగోపాలాచారి చెప్పారు.) బ్రిటను యుద్ధసన్నాహానికి తప్పక తోడ్పడుతాము. స్వరాజ్యం యివ్వండి.

ఈకోర్కెను బ్రిటిషు ప్రభుత్వం మన్నించలేదు. అందువల్ల బ్రిటిషు సామ్రాజ్య తత్వానికి భారత జాతీయోద్యమానికి సమాధానం కుదురలేదు. మన ప్రయత్నమంతా ఈసమస్యను మన జాతీయాశయాలకు సాధ్యమైనంత అనుగుణ్యంగా పరిష్కరించుకునేందుకు వినియోగించవలె.

మనసమస్యయింకా అదేవిధంగా వున్నపుడు, ఫాసిజమును ఖండిస్తూ, బ్రిటిషు ప్రభుత్వం ఫాసిజమును ధిక్కరిస్తున్నదిగనుక, ప్రపంచ కళ్యాణానికి ఫాసిజము చేటుపురుగు కనక దాన్ని నిర్మూలించేయవలయునని ఉపన్యాసాలిస్తూ మనం కూర్చుంటే మనజాతీయ స్వాతంత్ర్య వుద్యమానికి ఏవిధంగా తోడ్పడుతున్న వారమవుతాము?

అటీగాక భారత ప్రజాసామాన్యానికి ఫాసిజమును నిరోధించేదానికి ఉత్సాహాన్ని ఏవిధంగా రేకెత్తించగలము? వాళ్లనడినెత్తిన కూర్చుని కదలనీక, మెదలనీక సామ్రాజ్యతత్వం వ్యక్తిహరిస్తూవుంటే ఆసంకెళ్లు విడిబడకయుండే ఇంతకన్నా నెత్తిమీదున్న గొప్పవాడు యింకొకడొస్తాడు అనుకుంటే వారికేమర్థమవుతుంది? లేక ఇప్పుడు బ్రిటనుకు సంపూర్ణంగా సహాయంచేసి ఆపత్తునుండి రక్షించి, తర్వాత బ్రిటనుతో పోట్లాడి స్వాతంత్ర్యాన్ని గుంజుకునేమార్గం సులభంగా బోధపడుతుందా? కాకపోతే బ్రిటను కోసం కాక మనకోసమే పోట్లాడి, ఫాసిజమును నిర్మూలించాలె. తర్వాత బ్రిటనుతో వ్యవహారం పరిష్కరించుకుంటామని చెప్పాలె. కానిముందు ఎక్కువ ప్రమాదం విపరీతమైన అపాయం బ్రిటిషు సామ్రాజ్యాన్నిగదా ఎదుర్కొనేది, మనమెందుకు తొందరపడాలె అంటే మనమేం జవాబు చెప్ప గలము?

అందువలన ఇన్నిటికి కాంగ్రెసు కోర్కెను అంగీకరించి, కేంద్రంలో జాతీయ ప్రభుత్వాన్ని నెలకొల్పితే, ఫాసిజమును రూపుమాపుటకై మనం ముందుకుసాగే కర్తవ్యం. నిజంగా ఇప్పట్లో కాంగ్రెసు నాయకుల కంటె గొప్పమిత్రులు బ్రిటను కిప్పుడు ఈదేశంలో లేరు.

ఈ సమయంలో జాతీయోద్యమంలో శ్రద్ధ గలిగిన వారందరి కర్తవ్యమేమంటే కనీసం కాంగ్రెసు కోర్కెను బలపరచాలె. అందుకోసం ఆందోళన చేయాలె.

కనుక ఆన్టి-ఫాసిస్టు డే కంటె "జాతీయ ప్రభుత్వ దినము" అని ఆందోళన చేస్తే, భారత ప్రజాసామాన్యానికి అర్థమయ్యే సమస్య గావుంటుంది. భారతజాతీయోద్యమానికి, కాంగ్రెసు కోర్కెకు బలంచేస్తుంది.

కాంగ్రెసువైఖరి (రాజీ) ఎందుకు అంటారా, అదివేరేపద్ధతి. దానిసంగతి మేం చెప్పక్కరలేదు.

మాసలహా ఏంతమాత్రమంటే ఇప్పట్లో సాధారణంగా ఆందోళన చేయగలిగిన రెండు పద్ధతుల్లో మన జాతీయోద్యమానికి ఉపకరించే పద్ధతిలో ఆందోళన చేస్తే మంచిది.

---

## దక్షిణాఫ్రికా వైఖరి

జనరలు హెర్ట్జుజాగు గారు జర్మనీతో సంధి చేసు కోవలెనని ప్రతిపాదించిన తీర్మానం 85-38 వోట్లతో వీగిపోయినది. ఇంగ్లండుతో కలిసి యుద్ధంచేసి జర్మనీని నిరోధించవలెనన్న జనరలు స్మట్సు ప్రధానిమాట నెగ్గింది.

## వైద్యులకు జీతాలు

### సర్జనుజనరలు హితవు.

"జీవితంలో వ్యవహారంలోనైనా కష్టపడే వారికి తగినంతఫలితం దొరుకుతూవుండాలె. చాలా కాలంశ్రమించి వైద్యశాస్త్రములో పరిశ్రమ చేసిన వైద్యునికి ధనార్జనకి కష్టాలు వుండవలసిందేనా?

హాస్పత్రిలో ప్రతివారికీ ఉచితంగా వైద్య సహాయం యిస్తే డాక్టర్లు ప్రయివేటు ప్రాక్టీసువల్ల సంపాదించేదేమున్నది?

హాస్పత్రిముఖ్యంగా పేదవాళ్ళకొరకే అనే విషయాన్ని గమనించి జీతాలిచ్చిన వైద్యులకే అక్కడే ఆర్థికంగా లాభాలు లభించేటట్లు చూడవలెనని సర్జను జనరలు మేజ. హాలిస్‌ఫరు గారు మెడికలు కాలేజి వార్షికోత్సవ సందర్భంలో ఆగస్టు 29 వ తేదీన అధ్యక్షోపన్యాసం గావించినారు. వారి ఉపన్యాససారాంశాన్ని దిగువను యిస్తున్నాము.

వైద్య విజ్ఞానము దాచిపెట్టుకొనేది గాదు. వైద్యుడు తన అనుభవసంపదను అందరికి పంచిపెట్టడానికి సిద్ధంగా వుండాలె.

హాస్పత్రుల్లో ఆవరికి పద్ధతిని మార్పుచేయాలె. బ్రిటిషు మెడికలు సంఘంవారి సూచనల ననుసరించి హానరు సర్జన్లు మున్నగు తాత్కాలిక వుద్యోగములకుకూడ జీతములు నిర్ణయించబడిన తెలుగవర్నమెంటే ప్రభుత్వమై తనశ్రద్ధ వహించి ప్రవర్తిస్తుందని విశ్వసిస్తున్నాము.


ప్రపంచశాంతిస్థాపన దౌర్జన్యరహిత అసహాయోద్యమమే మూలము

ఇది 1940 లో

గాంధీ మహాత్ముడు యిస్తున్న సందేశము

28 సంవత్సరాల సత్యాగ్రహోద్యమ పరిణామము

హిందూ జాతీయోద్యమము

మహాత్మా గాంధీ

చిత్రము లో

చిత్రిత మయినది.



28 సంవత్సరాల నాటి


గాంధీ-బారిష్టరు

★ తెలుగులో అపూర్వ చారిత్రక చిత్రము ★

అక్టోబరు 2 వ తేదీ

మహాత్ముని జన్మదినము

ఆంధ్రదేశ ప్రసిద్ధ నగరాలలో విడుదల



1934 వ సంవత్సరము

గాంధీ మహాత్ముడు

For Particulars:

HEMALATHA PICTURES,

*61, Govindappa Naicken St, MADRAS.*

"నీవు పెండ్లాడిన మోహనరావు నన్ను మోసగించిన ఆ దుష్టునికొడుకు, అయిందేదో అయింది. నీవు అతని ముఖం చూడకు. అతనికీ నీకూ సంబంధంలేదు' అంటూ తండ్రి, సుశీలకు తన కడపటి మాటచెప్పి ప్రాణాలు వదలాడు

దుష్టుని కొడుకూ దుష్టుడు అవుతాడా?

వృద్ధుల వైరాలకు యువతీ యువకుల ప్రేమ బలికావలసిందేనా?




లలిత, వై. వి. రావు, నాగయ్యగార్లు ప్రముఖ భూమికలు నిర్వహిస్తున్న "విశ్వమోహిని" సనుకా కొత్తమార్గం చూపుతుంది—

మ్యూజిక్:
ఎం. రామచంద్రరావు

స్టూడియో:
న్యూటోన్

నర్తన:
కుల్ కర్ణి శ్రీనివాస్, బి. ఏ.,

వివరాలకు: శ్రీ జగదీశ్ ఫిలిమ్సు, 11: ఆలమ్మ రోడ్డు, కీల్పాక్, మద్రాస్.

# ఫాసిస్టు తత్వం-

## ఫాసిస్టు పెద్దల అభిప్రాయాలు.

**సామ్రాజ్యం:**

ఎక్కువబలం ఎవరికివుంటే వారికి వలసరాజ్యాలు దక్కుతవి. యూరపుఖండానికి ముడిసరుకులు, వలసరాజ్యాలుకావాలె. కనక "తెల్లజాతులే పరిపాలించాలె" అనేసూత్రం అమల్లోకి వచ్చింది. అది తప్పనిసరి.—హిట్లరు (1936 జనవరి తే 26 దిన మ్యూనిచ్ యూనివర్సిటీ విద్యార్థుల కిచ్చిన ఉపన్యాసంలోనుండి.)

సామ్రాజ్యతత్వం మానవజీవితంలో శాశ్వతమైన అత్యంతావశ్యకం. పశ్చిమంలో ఉత్తరంలో ఇటలీకి భవిష్యత్తులేదు. తూర్పున, దక్షిణాన ఆసియాలో, ఆఫ్రికాలో, ఇటలీ కృషిచేసి, ఆసియాను వశపరచుకొని, ఆఫ్రికాను సామ్రాజ్యంలో కలిపి నాగరికం చేయవలె.—ముసోలినీ (1919 సం॥లోని ఉపన్యాసంనుండి.)

**సంగ్రామం:**

యుద్ధం, యుద్ధం, యుద్ధమేకావాలె! ఇటలీ సంగ్రామానికి,, మహత్తర అద్భుత సంగ్రామానికి జోహారులు! సంగ్రామం వర్ధిల్లుగాక!

—ముసోలినీ.

సంగ్రామంలోనుంచి ఉద్భవించింది ఫాసిజం, సంగ్రామంలో అది పైకుబుకుతుంది, మహా సంగ్రామం ద్వారా తప్పక మనదేశం అభివృద్ధిని పొందలేదు.— మేరియోకార్లీ (సుప్రసిద్ధ ఫాసిస్టు పత్రికా రచయిత)

శాంతిపరత్వము అనే మాటను 1933 జనవరి తే 30 దీన జర్మను నిఘంటువులోనుంచి ఎందుకోసం తొలగించివేసినామో ప్రపంచానికి తెలియజెప్పవలసిన సమయిరి వస్తున్నది.

—వానుసేపను.

(1935 లో హిట్లరుయొక్క మొట్టమొదటి ప్రభుత్వంలో వైసుఛాన్సలరు. ఇప్పుడు ఒక విదేశాంగ మంత్రి.)

యుద్ధ ప్రయత్నాన్ని అణచి వేయగూడదు. ప్రకృతిని రూపుమాపగలమా?

—గోయెబ్బెల్సు.

**శాసనము - న్యాయశాస్త్రము:**

మన న్యాయస్థానములందు మగతనమే లేకుండా పోయింది. న్యాయమంటే, మంచిశిక్షలు వేయకపోతే ఎట్లా?

—ఒక బవేరియా న్యాయమూర్తి

జైలంటే భయపడేటట్లు కేస్తిగదా శిక్షవేసిన దానికి ఫలితంవుండేది?

—ఒక ప్రష్యా న్యాయమూర్తి.

మళ్ళీ నేరంచేయకుండా బాగా జైల్లో బాధిస్తే కాని లాభంలేదు. లేకపోతే శిక్షాస్మృతికి అర్థం వుండదు.

—గోరింగు.

**సాంఘిక రాజకీయ ఆదర్శాలు.**

ఫాసిజముయొక్క నూతన ఆదర్శమేమిటంటే ప్రభుత్వంయొక్క ధర్మం నాయకత్వం ప్రజల విధ్యుక్త ధర్మం తలవంచి నడుచుకోవడం.

పైనుంచి అధికారాన్ని శాసించేవాడు. క్రిందనుంచి శిక్షణకు జాతిని అలవరచేవాడుహిట్లరు.

—గోరింగు.

సమాజం రెండుభాగాలు తెలివిగలవారు, సామాన్యజనం మొదటి తెగకు వ్యవహారదక్షత, రెండవ తెగకు నమ్మిక భక్తి విశ్వాసము లక్షణాలు.

—పారెటో.

**కుటుంబము, స్త్రీలు.**

ఇల్లు స్త్రీయొక్కస్థానం అలసటచెందిన సోల్జరును ఓదార్చే కర్తవ్యం ఆమెది.

—గోరింగు.

అందాన్ని, అంగసౌష్టవాన్ని పెంపొందించుకొని, మంచిపిల్లల కనడం ఆడదాని కర్తవ్యం.

—గోయెబ్బెల్సు.

వీరపుత్రులను కని వాళ్లను సంగ్రామానికి పంపేకంటే ఉత్తమధర్మం నారీమణికేమున్నది?

—స్వస్తికనినాదం.

ఆడపిల్లలకు సైంటిఫికువిద్య గరపే విద్యాలయాలను తగ్గించవచ్చును! కుటుంబానికి స్త్రీ సేవచేయవలె.

—నాజీపార్టీ కరపత్రం. (1934)

కుటుంబానికి భర్త పెద్దవాడు. అతన్ని అనుసరించి భార్యపోవలెను. పిల్లలు తల్లిదండ్రులను గౌరవించవలెను, తండ్రి అధికారాన్ని ధిక్కరించగూడదు. తండ్రి సమ్మతిను లేకుండా కుమారుడుగాని కూతురుగాని యిల్లువదలి పోగూడదు.

—ఇటలీ ఫాసిస్టుపార్టీ వాక్యాలు.

**సైన్సు, విద్య.**

వేక్సినేషను భండాలమైనది. ఏదో విష క్రిములవల్ల ప్రతిరోగం వచ్చిందని చెప్పే సైన్సుతో మనకు నిమిత్తంలేదు. సామ్యవాద సైంటిస్టులు, యూదీయ పారిశ్రామికులు జర్మను జాతిని నిరసనచేటందుకు ఈకుట్రను పన్నినారు.

'జాతీయ ఆరోగ్యం' (1934)

నవీన స్పెషలిస్టు వైద్యులవల్ల ప్రయోజనములేదు. పూర్వకాలపు కుటుంబ వైద్యుల చేతుల్లో కుటుంబం భద్రంగా వుండగలదు. యువకులైన వైద్యవిద్యార్థులు వారిననుసరించుటుగాక. కెమికల్సు అక్కర్లేదు. మూలికలున్నవి. అవి దివ్యముగా పనికేస్తవి.

—డాక్టరు క్లేను.

విశ్వవిద్యాలయంలో జనరల్ సైన్సుచెపితే చాలదు. మిలిటరీ విద్యను, మిలిటరీ తత్వాన్ని ప్రబోధం చేయవలె.—[illegible]

**విజ్ఞానం:**

ప్రపంచ విజ్ఞానం అనే మాట నా చెవినిబడ్డప్పుడల్లా, నా పిస్టలును బయటికి తీస్తాను.-

—గోయెబ్బెల్సు.

గోతే మహాకవి (జర్మను జాతివాడైనా) అంతర్జాతీయ దృష్టి కలిగినవాడు కనక, స్వజాతి యెడల ప్రేమ చూపలేకపోయినాడు.

—ఎస్సరు. (బవేరియామంత్రి)

## నెల్లూరు తా॥ టీచర్ల యూనియన్.

నెల్లూరు తాలూకా ఎయిడెడ్ ఎలిమెంటరీ స్కూలు టీచర్ల యూనియన్ జనరల్ ఎలెక్షను 7-9-40 ఉదయం 7½ గం॥ నెల్లూరు ట్రెయినింగ్ స్కూలు భవనమున జరుగును. పైయూనియన్ ప్రథమ వార్షికోత్సవము అదినము సాయంత్రము 5½ గంటలకు నెల్లూరు పురమందిరమున జరుగును. సభ్యులెల్లరు విచ్చేయప్రార్థన.

—కార్యదర్శి.

# అఖిలభారత రైతుదినోత్సవాలు

## మద్రాసు

సెప్టెంబరు 1 తేది సాయంత్రం పీపుల్సు పార్కులో అఖిలభారత రైతుదినము ఉత్సవంగా జరుపబడింది. "గోభూమి" పత్రిక ఎడిటరు శ్రీ కె. ఎస్. ఎస్. సింహాగారు సభలో ఉపన్యసిస్తు, యీసంవత్సరం సెప్టెంబరు 1వ తేది ప్రత్యేకతేమంటే సరిగా ఒక సంవత్సరంక్రింద యీతేదీకే హిట్లరు తన దౌర్జన్యాన్ని ప్రపంచం మీద సాగించాడని, అతడు ప్రారంభించిన యుద్ధమువలన అనేక దేశాలలో బీదప్రజలు మరణించుటయేగాక, ఇండియాకు మాడిపోవుచున్నారనియు, పైప్రాయి ప్రకటనకు లొంగక కాంగ్రెసుకూడ కిసానుసభ అవలంబిస్తున్న మార్గాన్ని త్రొక్కి, భారతజాతి భారతాన్ని కాపాడవలసినదిగా హెచ్చరించారు.

*

## మందసా

అఖిలభారత కిసానుసంఘం కార్యదర్శి శ్రీ భారతి రంగాగారిని రథంలో పూరేగించిరి. ఈ మహోత్సవంలో 1 లక్ష మంది పాల్గొన్నారు. పూరేగింపు 4 మైళ్లు పొడుగున కన్నుల పండువుగ వుండినది. విద్యార్థులు, సేవకులు ఆహ్వానపత్రాలు సమర్పించారు. కిసాను నాయకులు రెడ్డి, రహిమత్ ఖాన్, రామమూర్తి, అప్పలనాయుడు, కృష్ణమూర్తి గారలు వుత్సవంలో పాల్గొన్నారు. కిసానులు కాంగ్రెసును బలపరచవలసిందనీ, స్వాతంత్ర్య సంపాదనకు సహకారం చేయవలసిందనీ, కిసానుసంఘాలలో విరివిగా చేరవలసిందనీ, భారతిదేవిగారు ఉద్బోధించారు. జిల్లాబోర్డులు, మునిసిపాలిటీలు, పంచాయతీబోర్డులు, గోదావరిజిల్లా వరదల బాధితులకు సహాయం చేయాలనీ, కార్మిక కమీషనరు గోదావరిజిల్లా కలెక్టరు బాధిత ప్రదేశాలలో సంచారం చేయాలనీ, సహాయ కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని కోరిరి.

*

## ప్రొద్దుటూరు

ఉద్దిశెట్టిపల్లెలో శ్రీ చంద్ర ఓబులురెడ్డిగారధ్యక్షతన సభ జరిగింది. సోటపల్లె, కోకటం, కొత్తపేట, దొరసానిపల్లె, గొల్లవరం, గ్రామాలనుండి రైతులు, కూలీలు, తండోపతండములుగ విచ్చేసిరి. మందసా రైతులకు సానుభూతి చూపుమా, ద్రవ్యసహాయం చేయాలనియు, రంగాగారిని త్వరలో విడుదల చేయాలనియు తీర్మానించారు.

*

## అలంఖాని పల్లె.

కడపజిల్లా అలంఖానిపల్లెలో తే 1 ది రైతు దినోత్సవం నంద్యాల పెద్ద సుబ్బారెడ్డిగారి అధ్యక్షతన విజయవంతముగా జరిగెను. చాలామంది రైతుకూలీలు హాజరైరి. మందసా దురంతాలు, పోలీసు దౌర్జన్యాలనుగూర్చియు, స్వరాజ్యావశ్యకతనుగూర్చియు ఉపన్యసించిరి. నాయకుల అకాల మరణములనుగూర్చియు, రంగా, మహమ్మదుషాగార్లను తక్షణం విడుదలచేయవలసిందనియు, ధరల కంట్రోలు విషయంలో రైతు ఉత్పత్తిచేయు వస్తువులకు కనీసపు ధర నిర్ణయించమనియు, వేరుశనగ, పొగాకుపంటలకు మార్కెట్టు చూపమనియు తీర్మానములు గావించిరి.

—వరదారెడ్డి.

*

## గుంటూరు.

కమ్మహాస్టలు విద్యార్థులు సమారంభంగా జరిపారు.

రైతునాయకులు కొమ్మారెడ్డి, శ్యాంబాబు అకాలమరణానికి సానుభూతి చూపారు. అరెస్టుచేయబడిన రైతునాయకులను విడుదల చేయాలన్నారు. మందసా రైతులపై కాల్పులను ఖండించారు. రైతులు తమదాస్యవిమోచనకు పాటుపడుటలో విద్యార్థులు సంపూర్ణ సహకారము యివ్వాలన్నారు.

*

## కొణకంచి.

తే 1 ది ఉదయం నగర సంకీర్తన, పాలకోయ రంగనాయకులుగారి అధ్యక్షతన సభ జరిగినది:—

లింగగిరి రాములు, రేపాల బుచ్చిరామయ్య అను మలరాము గోవిందశర్మ గారలు జమీందారీ విధాన అక్రమములగూర్చియు, రాజప్రతినిధి, అమెరీ ప్రకటనల నిష్ప్రయోజనమునుగూర్చియు, మాట్లాడిరి. వారి ప్రకటనలు స్వరాజ్య లక్ష్యమునకు తోడ్పడడం లేదని అసమ్మతి తీర్మానం చేయబడెను.

—రామగోవిందశర్మ.

*

## ఎడ్లపల్లి.

కాంగ్రెసుజండాను, రైతుజండాను వాయిద్యములతో పూరేగించారు. పి. కృష్ణమూర్తిగారధ్యక్షతన సభజరిగింది. పి. వి. కృష్ణభట్టాచార్యులు, పి. వి. కృష్ణయ్య, మస్తాన్ సాహెబ్ గారలు రైతు జీవితం గురించి గంభీరోపన్యాసాలు గావించారు.

## మల్లాం ప్రాంతం చలిజ్వరాలు

ఈచుట్టుప్రక్కల చలిజ్వరాల బాధ మిక్కుటంగా వుంది. 8 మాసాలువారు చేసిన క్యాంపు యీజ్వరదేవత యెత్తడంలేదు. యీ జ్వరదేవకు భయపడని మానవుడే యీ ప్రాంతంలో లేడు. యమధర్మరాజును గూడా మీసాలుబట్టి ఆడించే మా రాణాగారి ఉద్యోగులే యీ దేవత దెబ్బకు తట్టుకోలేక తాలూకా ఆఫీసును ఎత్తుకొని నాయుడుపేటకు పలాయనమైనారంటే యీ జ్వరదేవత బాధ ఎంత తీవ్రంగా ఉందో ఆలోచించండి!

### ఆసుపత్రి.

ఇంతకు ఏం చెయ్యాలనేమంటే? ఈ ప్రాంతంలో మరొక ఆసుపత్రి మల్లాం సెంటరులో పెట్టమని.

కావలి తాలూకాలో అన్ని ఆసుపత్రులు అక్కరలేదు. అక్కడగాని, మరోచోటగాని రెండుఆసుపత్రులుసర్ది ఈమూలకైనా యీ ప్రాంతంలో పెట్టమని మా మనవి.

ప్రెసిడెంటు గారొకసారి యీ ప్రాంతం పర్యటిస్తే అంతా బోధపడుతుంది.

—మల్లాం వాసుడు.

నమ్మకమైన నగల వర్తకులు
గుండాల పేరారెడ్డి
చిన్నబజారు - నెల్లూరు.
నమ్మకమగు బంగారు, వెండి
నగల వర్తకులు.
మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడియున్నవి. లేదా ఆర్డరునిస్తే వెంటనేచేసి యివ్వబడును




Printer, Publisher, and Editor: N. V. Ramanayudu, Zamin Ryot Power Press, 169 Danduvari St. Nellore.